## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 25

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**18 జూన్ 2020, 25 షవ్వాల్ 1441, హి.ఖ 18 ఎహ్‌సాన్ 1399, హి.శ.**


## పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు

وَلَا تُؤْتُوا السُّفَهَآءَ اَمْوَالَكُمُ الَّتِیْ جَعَلَ اللّٰهُ لَكُمْ قِيٰمًا وَّارْزُقُوْهُمْ فِيْهَا وَاكْسُوْهُمْ وَقُوْلُوْا لَهُمْ قَوْلًا مَّعْرُوْفًا○ (النساء:6)

“ మీకు ఆధారముగా ఉండ వలయునను అభిప్రాయముతో అల్లాహ్ మీకు ఇచ్చిన ఆస్తిని మూఢులకు అందజేయకుడు. వారికి దాని ఆస్తిలో నుండి భోజనము పెట్టుడు. వారికి వస్త్రముల నిమ్ము. వారికి హితోపదేశము చేయుడు. ” (నిసా: 06).

**అవతరించబోవు మసీహ్ నేనే, కోరినచో స్వీకరించుము. వినదగిన చెవులు యున్నవారు వినుము.**

**శిలువ విశ్వాసమును ముక్కలు ముక్కలు చేయుటకే నేను మసీహ్ పేరున పంపబడినాను.**

**నా కుడి, ఎడమ వైపున నున్న దేవదూతలతో నేను ఆకాశము నుండి అవతరించితిని. నా దేవుడు నా కార్యమును పూర్తి చేయుటకు వారిని సిద్ధముగా నున్న హృదయములలో అవతరించును. వాస్తవానికి చేయుచున్నాడు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మనము యున్నటువంటి కాలములో ప్రదర్శన, ఆత్మ, వాస్తవము నుండి దూరము, నీతి, నిజాయితి లేమితనము, సత్యము, సద్గుణముల పవిత్రత నుండి దూరము, ఆశ, లోభితనము, ప్రాపంచికమును అతిగా కోరుట వంటివి హజ్రత్ ఈసా అలైహిస్సలాం కాలములో యూదులలో వ్యాపించినట్లే వ్యాపించినవి. ఆ కాలములో యూదులు నిజమైన సత్కార్యముతో పూర్తిగా దూరమైనట్లే, ఆచారములు, అలవాట్లను సత్కార్యములుగా భావించేవారు. అంతే గాక నీతి, నిజాయితి, అంతర్గత పరిశుభ్రత, న్యాయము పూర్తిగా వారిలో కనుమరుగయ్యెను. నిజమైన సానుభూతి, స్వచ్ఛమైన కరుణ నామమాత్రముగా కూడ లేకుండెను. వివిధ వస్తువులను ఆరాధించుట నిజమైన ఆరాధకుని స్థానము పొందెను. ఈ దుష్టత్వములన్నియు నేటి కాలములో బహిర్గతమైనవి. ధర్మబద్ధ వస్తువులను కృతజ్ఞత, విధేయతతో వినియోగించరు. నిషేధమును చేయుటలో ఎలాంటి ద్వేషము, అసహ్యత మిగలలేదు. అల్లాహ్ తఆలా గొప్ప ఆజ్ఞలను సాకులతో విస్మరింతురు. మన అధిక విద్యావంతులు కూడ అప్పటి విద్యావంతులు, బోధకుల కంటే తక్కువేమి కాదు. దోమలు వడబోయుదురు, ఒంటెలను మ్రింగెదరు. ఆకాశ రాజరికమును ప్రజల ముందు మూసివేయుదురు. తాము స్వయముగా అందులోకి వెళ్లరు, వెళ్లేవారిని పోనివ్వరు. సుదీర్ఘమైన నమాజులు చదివెదరు కాని హృదయములో ఆ నిజమైన పోషకుని ప్రేమ యుండదు. వేదికలపై కూర్చొని విలపించుచు ఉపన్యాసములు చేయుదురు. కాని అంతర్గత పనులు మరో విధముగా యుండును. వారి కనులు విచిత్రమైనవి. హృదయ పీడనము, మోసపూరిత పనుల సంకల్పము యున్నను రోధించు నైపుణ్యత గలవి. వారి నాలుకలు విచిత్రమైనవి. పూర్తిగా అపరిచితులైనను మిత్రుత్వ నినాదము చేయును. ఇదే విధముగా యూదులలోని అలవాట్లు నలువైపుల వ్యాపించుచున్నవి. ధర్మబద్ధత, దైవభీతిలో చాలా తేడా ఏర్పడినది. విశ్వాస బలహీనత దైవ ప్రేమను చల్లార్చెను. ఇహలోక ప్రేమలో ప్రజలు నలిగి పోవుచున్నారు. ఇటులనే జరగవలసి యుండెను. ఎందుకనగా హజ్రత్ ఆలీ సయ్యద్నా వ మౌలానా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు భవిష్యవాణి చేసిరి. “ఈ సమాజముపై ఒక కాలము వచ్చును. వారు పూర్తిగా యూదులను పోల్చియుందురు. యూదులు చేసిన పనులన్నిటిని వీరు చేయుదురు. తుదకు యూదులు ఎలుక రంధ్రములో ప్రవేశించినచో వీరు కూడ ప్రవేశింతురు. అప్పుడు పారశీయులలో నుండి ఒకరు విశ్వాస బోధన చేయుటకు జన్మించును. విశ్వాసము ఆకాశమునకు చేరినను దానిని వారు అక్కడి నుండి పొందెదరు.”

ఇది ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి. దీని వాస్తవమును దైవవాణి నాకు తెలిపెను. విస్తారముగా దీని విశ్లేషణను నాకు తెలిపెను. హజ్రత్ మసీహ్ ఇబ్నె మర్యమ్ కూడ వాస్తవానికి విశ్వాస బోధన ఇచ్చేవారు. హజ్రత్ మూసా (అ) తర్వాత 14 వందల సం॥లకు వారు అవతరించిరి యుండిరి. ఆ కాలములో యూదుల విశ్వాస స్థితి చాలా బలహీనమయ్యెను. విశ్వాస బలహీనత వలన వారు అన్ని దుష్టత్వములలో చిక్కుకొనిరి. అవి అవిశ్వాస శాఖలు. ఈ సమాజమునకు కూడ నబీ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత సుమారు 14 వందల సం॥ల కాలము గడవగానే యూదులలో ఏర్పడిన ఆ ఆపదలే వీరిలో అనేకముగా ఏర్పడినవి. తద్వారా వారి గురించి చేయబడిన భవిష్యవాణి పూర్తి అయ్యెను. కనుక అల్లాహ్ తాలా తమ సంపూర్ణ శక్తితో వీరికి విశ్వాస బోధన ఇచ్చుటకు మసీహ్‌ని పోలిన వ్యక్తిని పంపెను. అవతరించబోవు మసీహ్ నేనే, కోరినచో స్వీకరించుము. వినదగిన చెవులు యున్నవారు వినుము. ఇది దైవ కార్యము. ప్రజల దృష్టిలో విచిత్రమైనది. ఎవరైనా ఈ విషయమును తిరస్కరించినచో ఇంతకు ముందు కూడ సత్యవంతులను తిరస్కరించనైనది. జకరియ్యా కుమారుడైన యుహన్నా/యహ్యాను యూదులు అసలు స్వీకరించలేదు. ఆకాశమున లేపబడి, మరల ఆకాశము నుండి అవతరించునని పవిత్ర గ్రంధములలో భవిష్యవాణి చేయబడిన వ్యక్తి ఇతడే నని హజ్రత్ మసీహ్ సాక్ష్యము కూడ ఇచ్చెను. అల్లాహ్ తఆలా సదా సంజ్ఞలతో పని తీసుకొనును. స్వభావము, ప్రత్యేకత, సామర్థ్యములను బట్టి ఒకరికి మరొకరి నామము సూచించును. ఇబ్రాహీమ్ హృదయము యున్న వ్యక్తి అల్లాహ్ తఆలా దృష్టిలో ఇబ్రాహీమ్ అనబడును. ఉమర్ ఫారూఖ్ హృదయము కలిగియున్న వ్యక్తి అల్లాహ్ తఆలా దృష్టిలో ఉమర్ ఫారూఖ్ అనబడును. ఈ సమాజములో కూడ అల్లాహ్ తఆలా సంభాషించు ముహద్దిస్‌లు యున్నచో వారు ఉమర్ అను హదీసును మీరు చదువరా? ముహద్దిసియ్యత్ హజ్రత్ ఉమర్‌తో అంతమైనదని దీని భావమా ? కానే కాదు. వాస్తవానికి ఎవరి ఆధ్యాత్మిక స్థితి ఉమర్ ఆధ్యాత్మిక స్థితి వలె నుండునో వారే అవసరమొచ్చినప్పుడు ముహద్దిస్‌లు అగుదురు. అందుకే నాకు కూడ ఒక సారి ఇట్లు దైవవాణి అందెను. **ఫీక మాద్దతున్ ఫారూఖియ్యతున్** బరాహీనె అహ్మదియ్యలో విస్తారముగా ప్రస్తావించిన విధముగా నాకు ఇతర మహానుల పోలికతో పాటు హజ్రత్ మసీహ్ స్వభావముతో కూడ ప్రత్యేక పోలిక గలదు.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మే 15 నాటి జుమా రోజున జుమా ప్రసంగం ఇవ్వనందున ఆ రోజు ఎం.టి.ఏ లో ప్రసారం చేయబడిన సెప్టెంబర్ 19, 2008 నాటి రమజాన్ మాసంను ఉద్దేశించి ఇచ్చిన జుమా ప్రసంగాన్ని పాఠకులకు అందించడం జరుగుతుంది.

తష్హుద్, తవూజ్, తస్మియ, సూరయే ఫాతియా పఠనాంతరం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా ప్రసంగించారు.

ఇది రమజాన్ మాసము, నిన్ననే మొదలైనట్లు అనిపిస్తుంది, చాలా వేగంగా ఈ రోజులు గడుస్తున్నవి. ఒక హదీసులో రమజాన్ ప్రాముఖ్యత ఇలా ప్రస్తావించబడెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. **హువ షహరున్ అవ్వలుహు రహ్మతున్ వ అవ్సతుహు మఘ్ఫిరతున్ వ ఆఖిరుహు ఇత్తఖున్ మిన న్నార్.** అనగా, ఆ మాసపు మొదటి పది రోజులు కరుణ, మధ్య పది రోజులు క్షమాగుణం మరియు చివరి పది రోజులు నకరము నుంటి మోక్షమును చేకూర్చునవి.

ఇప్పుడు నేను క్షమాగుణానికి చెందిన ఈ ప్రస్తుత పది రోజులు గురించి, అనంతరం చివరి భాగము గురించి కొన్ని విషయములను ప్రస్తావింతును. క్షమాభిక్ష ఎంత గొప్ప ఆదేశమనగా, స్వయముగా అల్లాహ్ తఆలాయే విశ్వాసులను క్షమాభిక్షకై యాచించుమని ఆజ్ఞాపించెను. ప్రవక్తల ద్వారా కూడ చెప్పించెను. విశ్వాసులకు క్షమాభిక్ష వైపు శ్రద్ధను కల్పించెను. అల్లాహ్ తఆలా విశ్వాసులను **వస్తఘ్ఫిరుల్లాహ్** అనగా అల్లాహ్‌తో క్షమాపణ యాచించుమని ఆదేశించిన వెంటనే **ఇన్నల్లాహ ఘఫూరు ర్రహీం** అని తనను గూర్చి ప్రకటించుకొనెను. అనగా నిశ్చయముగా అల్లాహ్ అతి క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్యమూర్తి. ఈ నెల క్షమాగుణ మాసమని అల్లాహ్ తాలా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రకటింపజేసి, ఈ విషయాన్ని విశ్వాసులకు తెలియజేయమని ఆదేశించి మరల స్వయముగా తాను కూడ నానుండే క్షమాపణలు కోరుకొమ్మని, నేను క్షమిస్తానని తెలిపినప్పుడు అల్లాహ్ తఆలా నిజంగానే క్షమించును. అల్లాహ్ తఆలా దాసులు క్షమాపణ కోరుతు, అతని ఆస్థానములో మోకరిల్లినప్పుడు అతడు క్షమించకపోవడమనేది అసాధ్యము. వాస్తవానికి కరుణ, క్షమాగుణము, నరకము నుండి మోక్షము అనునవి ఒకే అంతమునకు చెందిన దశలు. ఆ దశలే మొదట షైతాన్ నుండి దూరమై, ఆ తరువాత అల్లాహ్ తఆలా ప్రీతిని, ఆ తరువాత అతని సామీప్యమును పొందుట. అల్లాహ్ తఆలా కరుణ వలనే మానవునికి ఉపవాసములుండు అనుగ్రహము లభించును. ప్రార్థనలు చేయుటకు కూడ అనుగ్రహం లభించును. అతని ప్రీతిని పొందుటకు ధర్మబద్ధమైన పనులను కూడ కొంత కాలం వదిలివేయు అనుగ్రహము లభించును. అప్పుడు అల్లాహ్ తఆలా గత పొరపాట్లు, తప్పులను, పాములన్నిటిని క్షమిస్తు అట్టి వ్యక్తికి తన క్షమాగుణ దుప్పటిలో ఆశ్రయమిచ్చును. ఈ క్షమాగుణము కూడ అల్లాహ్ తఆలా కరుణా స్వభావానికి చెందినదే. క్షమించిన తర్వాత అతని కరుణ అంతటితో ఆగిపోదు. పైగా అల్లాహ్ తఆలా కరుణ, అతని శుభములతో క్షమాగుణము, పశ్చాత్తాపముల పరంపరలు కొనసాగును. ఈ కొనసాగింపు వలన ఒక మానవుడు నిస్వార్థముగా అల్లాహ్ తఆలాకు అంకితమగుటకు ప్రయత్నించును. అందుకై అల్లాహ్ తఆలా ప్రీతిని ఆకర్షించు సత్కార్యములను అతడు ఆచరించును. అల్లాహ్ తఆలా ఆదేశించిన సత్కార్యములను కూడ అతడు ఆచరించును. ఫలితముగా అతడు నరకము నుండి మోక్షము పొందును.

గడిచిన ఈ రమజాన్ రోజులలో అల్లాహ్ తఆలా కరుణ, క్షమాగుణములతో మనలో నుండి ఎవరైతే ప్రయోజనము పొందారో వారు అదృష్టవంతులు. ఈ రోజుల నుండి లబ్ది పొందుటకు ఇంకా సమయమున్నది. మానవుడు వివశుడై అతని సన్నిధిలో మోకరిల్లినప్పుడు, నేను కరుణించి నంతగా మిమ్ములను మరెవరు కూడ కరుణించరు అని అల్లాహ్ తెల్పుచున్నాడు. నన్ను అన్వేషించిన వాడు నన్ను పొందుతాడు. కనుక అల్లాహ్ కరుణను పొందుటకు, క్షమాప్రపూర్ణతను పొందుటకు అతణ్ణి అన్వేషించవలసిన అవసరమున్నది. మరల ఇలా ప్రకటించెను. నన్ను వెతుకుతు వచ్చిన వారు నా తలుపులు వారికోసం తెరిచి ఉండడంను చూసెదరు.

“ దానుడు నా వైపు నడుచుకొంటూ వచ్చినచో నేను పరుగెత్తుకుంటు వస్తాను ” అని అల్లాహ్ తాలా తెల్పినట్లు హదీస్‌లలో కూడ గలదు. అదే విధంగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా స్వయంగా ఇట్లు తెలిపెను. **వల్లజీన జహాదు ఫీనా లనహదియన్నహుం సుబులన** (అన్‌కబూత్:70) అనగా మాతో కలియుటకు ప్రయత్నించు వారికి మేము తప్పక మా మార్గముల వైపు వచ్చుటకు అవకాశమును కల్పించెదము. అస్తఘ్ఫార్ అనునది అల్లాహ్ తఆలా వైపు వెళ్లుటకు ఒక మార్గము. కాని అస్తఘ్ఫార్ అనగా నేమి?

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదములలో దీని అర్థమును తెలుపుతాను. వారిట్లనిరి. అస్తఘ్ఫార్ నిజమైన, వాస్తవ అర్థమేమనగా మానవ బలహీనత ఏదియును ప్రత్యక్షము కాకూడదని దేవునితో మనవి చేయుట. దేవుడు స్వభావమునకు శక్తినిచ్చుగాక! తన సహాయ, సహకార పరిధిలో తీసుకొనుట. కనుక అస్తఘ్ఫార్ పాపముల నుండి మోక్షము కల్పించుటయే గాకుండా భవిష్యత్తులో కూడ పాపముల నుండి దూరముండునట్లు చేయుట. మరల ఇట్లనిరి. రెండు అంశములు ఈ సమాజమునకు ప్రసాదించబడెనని గుర్తుంచుకోండి. ఒకటి శక్తిని పొందుట, రెండవది పొందిన శక్తిని ఆచరణ రూపంలో చూపించుట. అనగా అస్తఘ్ఫార్ అను ఆయుధముతో షైతాన్‌ను ఎదురించవచ్చును. తౌబహ్ ఆ ఆయుధమును ఉపయోగించుట. ఉపవాసమున్న ఒక వ్యక్తి నమాజులు కూడ చదువుతున్నాడు, నవాఫిల్ కూడ సలుపుతున్నాడు, పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము కూడ చేస్తున్నాడు, సాధ్యమైనచో సమయమున్నచో దర్స్ కూడ వింటున్నాడు. కాని తన సోదరుల హక్కుల గురించి పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా ఆదేశించిన ఆజ్ఞలను పాటించనప్పుడు అది నిజమైన పశ్చాత్తాపము, క్షమాపణ అనబడదు. ఉపవాసములతో నిజమైన లబ్ది పొందు ప్రయత్నము అనబడదు. అస్తఘ్ఫార్‌తో శక్తిని పొందుటకు చేసిన ప్రయత్నమును నిస్వార్థముగా అల్లాహ్ తఆలా కొరకు వినియోగించినప్పుడే నిజమైన లబ్ది చేకూరును.

స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తమునకు ఏమి చేయవలసి ఉంటుంది?అనే ఆంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మూడు విషయాల వైపు మనకు శ్రద్ధను కల్పించడం జరిగింది.

మొదటి విషయమేమనగా, ప్రతి చెడు భావన, ప్రతి చెడు ఆలోచన ముందుగా మానవుని మెదడులో జనిస్తుంది. కావున తమ మెదడును సాధ్యమైనంత మేరకు పవిత్రముగా ఉంచుకోనంత వరకు స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము లభించదు. రెండవ విషయమేమనగా, ఒకవేళ ఏదేని తప్పిదము లేదా చెడు జరిగినచో, లేదా మెదడులో చెడు ఆలోచనలు అతిగా వస్తున్నచో, అందుకు మానవుడు సిగ్గుపడుతూ, ఆవేదన చెందాలి. మూడవ విషయమేమనగా, ప్రాయశ్చిత్తము చేయు వ్యక్తి నేను అన్ని రకాల చెడులను పూర్తిగా వదిలివేయుదును అనే ఒక గట్టి సంకల్పాన్ని

ఏర్పర్చుకోవాలి.

ప్రాయశ్చిత్తము చేసుకొనువారు ఈ మూడు విషయాలను తమలో కల్పించుకున్నచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా అల్లాహ్ తాలా వారికి స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము చేసుకొను భాగ్యమును కల్పించును. చెడులను సద్గుణాలుగా మార్చునట్టి ఈ స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తమును గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలియజేశాడు. మన్ తాబ వా ఆమన వ అమిలా స్వాలిహన్ ఫ ఉలాయిక యుబద్దిలుల్లాహు సయ్యిఆతిహిం హసనాతిన్ వకానల్లాహు ఘఫూర రహీమ (ఫుర్కాన్: 71). అనగా ప్రాయశ్చితం చేయువారి, విశ్వసించువారి, సత్కార్యములు చేయువారి చెడులనే అల్లాహ్ తాలా సద్గుణాలుగా మార్చివేయును. అల్లాహ్ అధికముగా క్షమించువాడును, పదే పదే కరుణించువాడును.

ఈ ఉపవాస రోజులు అందుబాటులో ఉన్నందున ఈ మాసంలో మానవుడు సహనంను, త్యాగాన్ని అలవర్చుకొను శిక్షణను తీసుకొనుటకు ప్రయత్నించును. ఇలాంటి ప్రయత్నాలు చేసినప్పుడే క్షమాపణలతో కూడిన దశకం క్షమింప జేయుటకు తగిన సామాగ్రిని ఏర్పాటు చేయును. కేవలం మధ్య దశకమే గాకుండా, చివరి దశకం కూడ మానవునికి క్షమాపణ కల్పించు సామాగ్రిని ఏర్పాటు చేయును. కేవలం రమజాన్ మాసములోనే గాకుండా తరువాత వచ్చునట్టి ప్రతి మాసంలో కూడ, ప్రతి సంవత్సరం మరియు ప్రతి సంవత్సరములో వచ్చునట్టి ప్రతి రోజు కూడ క్షమింపజేయు సామాగ్రిని కల్పించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: “ దాసుడు స్వచ్ఛమైన మనస్సుతో దేవుని వైపు శ్రద్ధను కనబర్చుతున్నప్పుడు దేవుడు దాసుని పట్ల శ్రద్ధ చూపడనే విషయాన్ని విజ్ఞత ఎందుకు ఆమోదిస్తుంది. వాస్తవానికి అత్యంత కరుణామయుడైన, దయామయుడైన ఆ అల్లాహ్ దాసుడికన్న ఎన్నో రెట్లు ఎక్కువగా అతని వైపు శ్రద్ధను కనబర్చును. అందుకోసమే పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా పేరు .... తవ్వాబ్ అని పేర్కొనడం జరిగింది. అనగా అధికముగా శ్రద్ధను కనబర్చువాడు. కావున దాసుని శ్రద్ధ కేవలం తప్పిదము, సిగ్గు, ఆవేదన, ఆత్రుతతో కూడినదై యుండును. కాని దేవుని శ్రద్ధ కరుణామ యముగా, క్షమాప్రాయముగా ఉంటుంది.”

హుజూర్ అన్వర్ ఈ విధముగా తెల్పినారు: అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మధ్య దశకంను క్షమాప్రపూర్ణ దశకంగా ప్రకటించినప్పుడు అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగా మన ఆచరణలు ఉన్నప్పుడే ఈ క్షమా ప్రపూర్ణత తన ప్రభావంను మనపై చూపుతుంది. అలా అస్తఘ్ఫార్‌లు మరియు సత్కార్యములు మనలను రమజాన్ మాసపు చివరి దశకంలోకి ప్రవేశింపజేసినప్పుడే ఆ చివరి దశకం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశం మేరకు అది మనలను నరకంనుండి కాపాడునది అవుతుంది.

మరల ఇట్లనిరి: కావున ఈ శిక్షణ భరితమైన ఈ మాసంలో ప్రత్యేకించి అహ్మదీయులు దుఆలు చేస్తూ, అస్తఘ్ఫార్‌లు, నవాఫిల్‌లు చదువుతూ, సహనంను ప్రదర్శిస్తూ అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఆపై స్వర్గమును తమ సామీప్యంనకు తెచ్చుకొనుటకు ప్రయత్నించవలెను. ఇలాంటి సత్కార్యములు చేయువారిని, కేవలం అల్లాహ్ ప్రీతిని పొందుటకు సత్కార్యములు చేయువారిని ఉద్దేశిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వ జజాహుం బిమా సబరు జన్నతన్ వ హరీర (అద్దహర్: 13) అనగా వారు సత్కార్యాములను కొనసాగించడం వలన, సహనంను ప్రదర్శించడం వలన వారికి స్వర్గమును, పట్టు వస్త్రాలను అనుగ్రహించడం జరుగుతుంది.

మనం ఈ రమజాన్ మాసం నుండి లబ్ధి పొందుతూ, అల్లాహ్ తాలా తెల్పినట్లుగా వ ఉజ్‌లిఫతిల్ జన్నతు లిల్ ముత్తఖీన్ (అష్షురా: 91) అనగా, నిష్టాపరులకు స్వర్గం దగ్గరికి చేయబడును. దూరం చేయబడదు. అని తెలుపబడిన వారిలో పరిగణింపబడుటకు ప్రయత్నించాలి. హాజ మా తుఅదూన లికుల్లి అవ్వాబిన్ హాఫీజ్ (ఖాఫ్: 33). అనగా మీకు వాగ్దానం చేయబడింది ఇదియే. ఈ వాగ్దానం అల్లాహ్ ముందు మోకరిల్లు ప్రతి వ్యక్తికి, తమ సత్కార్యములను పరిరక్షించువారికి వర్తించును. అదే విధముగా అల్లాహ్ తాలా అనుగ్రహించినటు వంటి ధర్మశాస్త్రానికి అనుగుణముగా నడుచుకొనువారికి కూడ ఈ వాగ్దానం వర్తించును. కావున మనలోని ప్రతి ఒక్కరు ఈ రమజాన్ మాసంలో అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విధముగా నడుచుకొనుటకు ప్రయత్నించవలెను. ఈ చివరి దశకంలో కూడ ఈ శుభములను పొందుతూ, దేవుని ప్రీతిని పొందుతూ, అతని స్వర్గంలో ప్రవేశించు వారిగా మనలను అల్లాహ్ తీర్చిదిద్దునుగాకా!. సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కూడ కల్పించుగాకా!.

స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తమునకు ఏమి చేయవలసి ఉంటుంది?. అనే ఆంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మూడు విషయాల వైపు మనకు శ్రద్ధను కల్పించడం జరిగింది.

మొదటి విషయమేమనగా, ప్రతి చెడు భావన, ప్రతి చెడు ఆలోచన ముందుగా మానవుని మెదడులో జనిస్తుంది. కావున తమ మెదడును సాధ్యమైనంత మేరకు పవిత్రముగా ఉంచుకోనంత వరకు స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము లభించదు. అస్తఘ్ఫిరుల్లాహి రబ్బి మిన్ కుల్లి జంబిన్ వఅతూబు ఇలైహి అనే పదాలను మెదడు యొక్క భావాలు అనుసరించకుండా కేవలం నోటితో ఈ పదాలను పలికినంత మాత్రమున ఎలాంటి ప్రయోజనం చేకూరదు.

రెండవ విషయమేమనగా ఒకవేళ ఏదేని తప్పిదము లేదా చెడు జరిగినచో, లేదా మెదడులో చెడు ఆలోచనలు అతిగా వస్తున్నచో , వాటిని అదుపు చేయలేక పోవుచున్నచో వాటిని ఎట్టి పరిస్థితులలోనైన ఆ ఆలోచనలను దూరం చేసుకొనుటకు ప్రయత్నిస్తూ, జరిగిన వాటికి మానవుడు సిగ్గుపడుతూ, ఆవేదన చెందాలి. పాపములనగా కేవలం పెద్ద పెద్ద పాపములే కావు, అన్ని రకాల చెడులు, ఇతరుల హక్కులను హరించివేయడం, ఇతరులను చెడు పేర్లతో పిలువడం వంటి వన్నియు కూడ పావపు పరిధిలోకే వచ్చును. ఇవియే ప్రాయశ్చిత్తమును స్వీకరింపబడకుండా అడ్డుకుంటాయి.

అనేక మంది కోర్టు వ్యాజ్యాలలో ఇతరుల హక్కులను హరించి






వేయుటకు ప్రయత్నిస్తారు. చివరికి తోడబుట్టిన అన్నదమ్ములే ఒకరి హక్కులను మరొకరు హరించి వేయాలని చూస్తుంటారు. భార్య భర్తలు ఒకరినొకరు మోసం చేసుకుంటూ ఉంటారు. ఇలాంటి చెడు పనులు చేస్తూ వేము ప్రాయశ్చిత్తం చేస్తున్నాము, అల్లాహ్ తాలా మమ్ములను క్షమించివేస్తాడని భావించడం తప్పుడు ఆలోచనయే అగును. ఇది మానవుని దురాలోచనయే అగును. ఒకవేళ ఒక చిన్న తప్పిదము జరిగినను జరిగిన తప్పిదానికి సిగ్గుపడుతూ, ఆవేదన చెందినప్పుడే నిజమైన మరియు స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము అనబడును.

మరల మూడవ విషయమేమనగా, ప్రాయశ్చిత్తము చేయు వ్యక్తి నేను అన్ని రకాల చెడులను పూర్తిగా వదిలివేయుదును అనే ఒక గట్టి సంకల్పాన్ని ఏర్పర్చుకోవాలి. ఒకవైపు అస్తఘ్‌ఫార్ చేస్తూనే మరోవైపు ఇది రమజాన్ మాసం, కొంత కాలం తప్పులు చేయకుండా ఉందాము, ఇతరుల హక్కులను హరించి వేయకుండా ఉందాము. రమజాన్ మాసం తరువాత మనం చూసుకుందాము అనే ఆలోచనలను కల్గియున్నచో మనోభావాలను అర్థం చేసుకొనునట్టి అల్లాహ్ అట్టి ఆలోచనలు కల్గినట్టి ప్రజలను క్షమించు విషయంలో ఎలాంటి శ్రద్ధను చూపించడు. తౌబహ్-ఏ- నసూహ్ అనగా స్వచ్ఛమైన ప్రాయశ్చితము చేయమని అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా తెలియజేయుచున్నాడు. ఎలాంటి మోసపూరిత మాటలు ఉండకూడదు. అల్లాహ్ తాలాను ఎవరు కూడ మోసం చేయలేరు.

ప్రాయశ్చిత్తము చేసుకొనువారు ఈ మూడు విషయాలను తమలో కల్పించుకున్నచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా అల్లాహ్ తాలా వారికి స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము చేసుకొను భాగ్యమును కల్పించును. ఫలితముగా అతనిలోని చెడులన్ని దూరమై, సద్గుణాలు, సత్ప్రవర్తనలు వాటి చోటును తీసుకుంటాయి. సద్గుణాలపై ఇదొక విజయము అనబడును. ఆపై శక్తి సామార్థ్యములను అనుగ్రహించడం అల్లాహ్ తాలా బాధ్యత. ఎందుకనగా అన్ని రకాల శక్తి సామర్థ్యాలకు అతడే యజమాని. కావున చెడులను సద్గుణాలుగా మార్చునట్టి ఈ స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తమును గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలియజేశాడు. మన్ తాబ వా ఆమన వ అమిలా స్వాలిహన్ ఫ ఉలాయిక యుబద్దిలుల్లాహు సయ్యిఆతిహిం హసనాతిన్ వకానల్లాహు ఘఫూర రహీమ (ఫుర్కాన్: 71). అనగా ప్రాయశ్చితం చేయువారు, విశ్వసించువారు, సత్కార్యములు చేయువారి చెడులనే అల్లాహ్ తాలా సద్గుణాలుగా మార్చివేయును. అల్లాహ్ అధికముగా క్షమించువాడు, పదే పదే కరుణించువాడు.

ఇలాంటి మార్పును కల్పించుకోవలసిన అవసరం ఉన్నది. ముందుగా మనోభావాలను పవిత్రం చేసుకోవడం కోసం అస్తఘ్‌ఫార్‌లతో పాటు ప్రయత్నాలు కూడ చేయాలి. ఆ తరువాత చిన్న చిన్న తప్పిదాలపై కూడ తప్పుచేశాననే బాధ, ఆవేదన కలగాలి. ఆ తరువాత ఎలాంటి పరిస్థితులు ఎదురైనను, ఎలాంటి ఆశలు చూపినను చెడుల దరికి చేరకూడదనే ఒక గట్టి సంకల్పాన్ని కల్గి ఉండాలి. ఆపై తమ ప్రతి పని, ప్రతి కార్యము అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగా ఉండునట్లుగా ప్రయత్నించాలి. ఈ ఉపవాస రోజులు అందుబాటులో ఉన్నందున ఈ మాసంలో మానవుడు సహనంను, త్యాగాన్ని అలవర్చుకొను శిక్షణను తీసుకొనుటకు ప్రయత్నించును. రోజాల శుభముల నుండి అనుగ్రహాన్ని పొందుటకు ఈ ప్రయత్నాలే ఫలితాన్నిచ్చును. ఇలాంటి ప్రయత్నాలు చేయవలెయును. అప్పుడే క్షమాపణలతో కూడిన దశకం క్షమింప జేయుటకు తగిన సామాగ్రిని ఏర్పాటు చేయును. కేవలం మధ్య దశకమే గాకుండా, చివరి దశకం కూడ మానవునికి క్షమాపణ కల్పించు సామాగ్రిని ఏర్పాటు చేయును. కేవలం రమజాన్ మాసమే గాకుండా తరువాత వచ్చునట్టి ప్రతి మాసం కూడ, ప్రతి సంవత్సరం మరియు ప్రతి సంవత్సరములో వచ్చునట్టి ప్రతి రోజు కూడ క్షమింపజేయు సామాగ్రిని కల్పించును. కావున మధ్య దశకం క్షమింపజేయు దశకమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన ఉపదేశము వెనుక ఉన్నటు వంటి ఈ స్ఫూర్తిని అర్థము చేసుకుంటూ, అందుకు అనుగుణముగా నడుచుకొనుటకు మనము ప్రయత్నం చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: " దాసుడు స్వచ్ఛమైన మనస్సుతో దేవుని వైపు శ్రద్ధను కనబర్చుతున్నప్పుడు దేవుడు దాసుని పట్ల శ్రద్ధ చూపడనే విషయాన్ని విజ్ఞత ఎందుకు ఆమోదిస్తుంది. వాస్తవానికి అత్యంత కరుణామయుడైన, దయామయుడైన ఆ అల్లాహ్ దాసుడికన్న ఎన్నో రెట్లు ఎక్కువగా అతని వైపు శ్రద్ధను కనబర్చును. అందుకోసమే పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా పేరు .... తవ్వాబ్ అని పేర్కొనడం జరిగింది. అనగా అధికముగా శ్రద్ధను కనబర్చువాడు. కావున దాసుని శ్రద్ధ కేవలం తప్పిదము, సిగ్గు, ఆవేదన, ఆత్రుతతో కూడినదై యుండును. కాని దేవుని శ్రద్ధ కరుణామ యముగా, క్షమాప్రాయముగా ఉంటుంది." (చశ్మయే మఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 133-134, ప్రచురణ లండన్).

కావున మనలో ఎవరైతే నిజమైన అస్తాఘ్‌ఫార్‌లు చేయుచూ, స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము ఆశించుతూ, ఈ శుభప్రదమైన రమజాన్ మాసంలో ఆయా శుభాల ప్రభావాలను తమలో చూసుకుంటూ, దేవుని యొక్క కరుణా మరియు క్షమాగుణాలతో ప్రభావితులవుదురో వారు చాలా అదృష్టవంతులు. ఒకవేళ అలసత్వ మవుచున్నచో అది కేవలం దాసుల వైపు నుండే అవుతుంది. నిర్లక్ష్యమవుచున్నచో అది కూడ దాసుల వైపు నుండే అవుతుంది. లేనిచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెల్పినట్లుగా అల్లాహ్ తాలా దాసుని కన్న ఎక్కువగా అతని వైపు శ్రద్ధను కనబర్చుతాడు. ఈ విషయమునే అల్లాహ్ ఒక చోట ఈ విధముగా తెల్పుచున్నాడు. దాసుడు తన వద్దకు రావాలని, ప్రాయశ్చిత్తం చేసుకోవాలని అల్లాహ్ తాలా ఎదురు చూస్తుంటాడు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా కూడ తెల్పుచున్నాడు. వల్లాహు యురీదూ అన్‌యతూబ అలైకుం (నిసా: 28) అనగా మిమ్ములను కరుణించాలని అల్లాహ్ తాలా ఎదురు చూస్తున్నాడు. మీ ప్రాయశ్చిత్తమును స్వీకరిస్తూ మిమ్ము సత్కరించాలని చూస్తున్నాడు. కావున ఏ పనినైతే అల్లాహ్ తాలా మీ కోసం ఎంచుకున్నాడో, దానిని పూర్తి చేయాలని కోరుకుంటున్నాడో దానిని పూర్తి చేయకుండా ఎలా ఉండగలడు. అందుకే అస్తాఘ్‌ఫార్‌లు చేస్తూ దేవుని సన్నిధిలో మోకరిల్లడం ఇది దాసుని కర్తవ్యం. ఆ తరువాత దేవుడు ఏ విధముగా

R. Subbarao
MARKETING HEAD

GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా అశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

శ్రద్ధను కనబర్చుతూ అతని వైపు వచ్చునో చూడండి.

కావున ఈ మాసంలో అల్లాహ్ తాలా యొక్క కరుణ, క్షమాగుణాల ఇతర మాసాల కంటే ఎక్కువగా తన దాసులపై కురిపించుచున్నచో వాటి నుండి ప్రయోజనం పొందుటకు సాధ్యమైనంత మేరకు ప్రయత్నించవలెను. ఆపై ఎల్లప్పుడు అల్లాహ్ తాలా యొక్క ఈ ఆదేశమును గుర్తుంచుకోవలెను. వ మన్ తఅబ వ అమిల స్వాలిఅన్ ఫ ఇన్నహు యతూబు ఇలల్లాహి మతాబ (ఫుర్ఖాన్: 72). అనగా ఎవరైతే ప్రాయశ్చిత్తం చేయుచూ, సత్కార్యములు చేయుదురో, వారే స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తముతో దేవుని వైపు మ్రొగ్గు చూపేవారగుదురు. ఇక్కడ స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తముతో పాటు సత్కార్యములు చేయాలనే నిబంధన గలదు. కావున నేను ముందుగా తెల్పినట్లుగా, అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మధ్య దశకంను క్షమాప్రపూర్ణ దశకంగా ప్రకటించాడు. కావున అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగానే మన ఆచరణలు ఉన్నప్పుడే ఈ క్షమా ప్రపూర్ణత తన ప్రభావంను మనపై చూపిస్తుంది.

అలా అస్తాఘ్ఫార్‌లు మరియు సత్కార్యములు మనలను రమజాన్ మాసపు చివరి దశకంలోకి ప్రవేశింపజేసినప్పుడే ఆ చివరి దశకం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశం మేరకు అది మనలను నరకంనుండి కాపాడునది అవుతుంది. అల్లాహ్ తాలా ఒకచోట ఈ విధముగా తెల్పుచున్నాడు. వమా కాన అల్లాహు ముఅజ్జిబహుం వ హుం యస్తఘ్ఫిరూన్ (అల్ అన్‌ఫాల్ :34)అనగా క్షమాపణలు యాచించువారిని అల్లాహ్ శిక్షించడు.

ఏ విధముగా మీరు నా నుండి క్షమాపణలు పొందగలరు?, ఏ విధముగా నేను పూర్వపు జాతుల వారితో వ్యవహరించాను? అనే విషయాలను అల్లాహ్ తాలా అనేక విధాలుగా మనకు నచ్చజెప్పుటకు ప్రయత్నిస్తున్నాడు. ఇందుకై పూర్వికుల ఉదాహారణలను తెల్పుచూ, ప్రవక్తల సంఘటణలను తెల్పుచూ, ప్రవక్తల ద్వారా ఉపదేశింపజేయుచూ ఇప్పుడు కూడ నేను అదే విధముగా వ్యవహరించెదను అని తెల్పుచున్నాడు. మానవుడు ఒక ప్రత్యేక శ్రద్ధతో, దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను నెరవేర్చుటకు ప్రయత్నిస్తున్నచో, తన నమాజ్‌లను కూడ కాపాడుకుంటున్నచో, నవాఫిల్ ద్వారా కూడ వాటిని అందముగా మలుచుచున్నచో, అస్తఘ్ఫార్‌లు కూడ చేయుచున్నచో ఇతర సత్కార్యములను కూడ కొనసాగించుచున్నచో అలా చివరికి హదీస్‌లో పేర్కొన్నట్లుగా ఒకవేళ అతనితో ఎవరైన తగాదపడినను, దూషించినను అతడు ఏ మాత్రం తిరిగి సమాధానం ఇవ్వకుండా కేవలం నేను ఉపవాసంను పాటిస్తున్నాను అని మాత్రమే సమాధానం ఇచ్చి మౌనంను పాటించవలెను. ఆపై నేను శిక్షణా కాలంలో ఉన్నాను. కావున దేవుని ఆదేశాలను నా జీవితంలో భాగముగా చేసుకోవాలని భావించాలి. అప్పుడే అలా భావించిన వ్యక్తి తప్పకుండా దేవుని ప్రీతిని పొందగలడు. అతడు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుతూ నిశ్చయముగా నరకం నుండి మోక్షమును పొందును. అలా అతడు దేవుని స్వర్గములోకి ప్రవేశించును. నేను ప్రారంభములో ఒక హదీస్‌ను ఆధారముగా తెల్పినాను. ఆ హదీస్ వివరణలో ఈ విధముగా కూడ పేర్కొనబడడం జరిగింది. ఏ వ్యక్తి అయినా ఈ మాసంలో ఉత్తమ లక్షణమును అలవర్చుకున్నచో అనగా ఏదేని మంచి పనిని ప్రారంభించినచో, ఆ పనిని కొనసాగించినచో లేదా ఏదేని సత్కార్యమును ఆచరిస్తున్నచో అతడు ఇతర అన్ని బాధ్యతలను నెరవేర్చిన వాడగును. అతనిపై ఉన్నటు వంటి బాధ్యతలను అతడు నెరవేర్చినట్లగును. ఎవరైన ఏ ఒక్క బాధ్యతనైన ఈ మాసంలో అలవర్చుకున్నచో అతడు రమజాన్ మాసంలో కాకుండా ఇతర రోజులలో 70 బాధ్యతలను నెరవేర్చినవాడగును. మరియు రమజాన్ మాసం సహనంను పాటించు మాసం. ఈ మాసంలో సహోనం పాటించడం వలన స్వర్గం ప్రతిఫలంగా లభించును. ఇది సోదర బాంధవ్యాలను నెరవేర్చునట్టి మాసం. అనగా ఇతరుల బాధలను పాలుపంచుకోవడం వంటింది. ఇతరులతో మృదువుగా వ్యవహరించడం, ఇతరులను క్షమించివేయుడం. పరస్పరం ప్రేమాభి మానాలను, సోదర బాంధవ్యములను నెలకొల్పడం. ఈ సత్కార్యములన్ని దేవుని హక్కులను అతని దాసుల హక్కులను చెల్లించుట వైపు మానవున్ని తీసుకెళ్ళును. ఒక విధముగా చూసినచో పైన పేర్కొనబడినవి ఈ హక్కుల విశ్లేషణలోని భాగాలే.

ఎవరిలోనైతే ఈ సద్గుణాలన్ని ఉండునో వారికి నరకం నుండి మోక్షం లభించునని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తను అందించారు. క్రమం తప్పకుండా సత్కార్యములను కొనసాగించువారికి, అల్లాహ్ తాలా ఆదేశానుసారం ఆచరించువారికి, తమపై చేయబడే దౌర్జ్యనంపై సహనంను పాటించువారికి అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గపు శుభవార్తనిచ్చారు.

సాధారణముగా రమజాన్ మాసములో పాకిస్తాన్‌లో మరియు ఇతర దేశాలలో పేరు గాంచిన ఉలమాలు తమ ప్రభావాన్ని ప్రదర్శిస్తూ, ముసల్మానులను చెడు మార్గాలపై నడిపిస్తుంటారు. అహ్మదీయులపై దౌర్జ్యనం చేయుటకు క్రొత్త క్రొత్త మార్గాలను అన్వేషించడం జరుగుతుంది. ఈ దృశ్యాలు మనకు కనిపిస్తూనే ఉన్నాయి. నేను గత జుమా ప్రసంగంలో కూడ ఈ విషయాన్ని తెల్పినాను. అహ్మదీయులను మానసికంగా, ఆధ్యాత్మికముగా, ఆర్థికముగా, ప్రాణపరంగా కష్టాలకు, నష్టాలకు గురి చేయుటకు ప్రయత్నించడం జరుగుతుంది. కాని మనకు మాత్రం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సహనంను వీడకూడదనే బోధనలను బోధించారు. ప్రత్యేకించి రమజాన్ మాసంలో సత్కార్యములు ఆచరించు విశ్వాసులకు, సహనంను ప్రదర్శించు విశ్వాసులకు అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గపు శుభవార్త నిస్తున్నారు. కావున ఈ శిక్షణ భరితమైన ఈ మాసంలో ప్రత్యేకించి అహ్మదీయులు దుఆలు చేస్తూ, అస్తాఘ్ఫార్‌లు, నవాఫిల్‌లు చదువుతూ, సహనంను ప్రదర్శిస్తూ అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఆపై స్వర్గమును తమ సామీప్యంనకు తెచ్చుకొనుటకు ప్రయత్నించవలెను. ఇలాంటి సత్కార్యములు చేయువారిని, కేవలం అల్లాహ్ ప్రీతిని పొందుటకు సత్కార్యములు చేయువారిని ఉద్దేశిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వ జజాహుం బిమా సబరు జన్నతన్ వ హరీర (అద్దహర్: 13) అనగా వారు సత్కార్యాములను కొనసాగించడం వలన, సహనంను

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్నికంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ప్రదర్శించడం వలన వారికి స్వర్గమును, పట్టు వస్త్రాలను అనుగ్రహించడం జరుగుతుంది. కావున ఒకవేళ నేడు అహ్మదీయులపై దౌర్జన్యము జరుగుచున్నచో ఈ దౌర్జన్యము కేవలం మనం అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా నడుచుకుంటున్నందుకే చేస్తున్నారనే విషయం అహ్మదీయులమైన మన అందరికి తెలుసు. అవతరించినటు వంటి ఇమాం మహ్దిని మనం విశ్వసించాము, అందుకే మనపై దౌర్జన్యము జరుగుచున్నది. శత్రువులను దౌర్జన్యము చేయనియ్యండి. మీరు సహనంను ప్రదర్శించండి. ఫలితముగా మనం అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారమగుదుము. దౌర్జన్యం చేయువారిని అల్లాహ్ తాలా భయభ్రాంతులకు గురి చేశాడు. అవన్నియు పవిత్ర ఖుర్ఆన్‌లో నిండి యున్నాయి. ఇలా రెచ్చగొట్టేవారితో ఎలా వ్యవహరించును అనే విషయం అల్లాహ్ తాలాకే బాగుగా తెలుసు. కాని నేటి రోజులలో మనపై ఉన్నటువంటి బాధ్యత ఏమనగా, మానవతా దృక్పథంతో సాధారణముగా ముస్లిం సమాజం కరుణించబడాలని దుఆలు అధికముగా చేయాలి. ఇంతగా దౌర్జన్యం చేయువారి కొరకు ఎందుకు దుఆలు చేయాలని కొందరు అహ్మదీయులు ఆలోచిస్తుంటారు. ఇలాంటి సమయంలో మనం గుర్తుంచుకోవలసి విషయమేమనగా, ముసల్మానులలో అధికులు ధర్మము విషయంలో చాలా ఉద్రేకముతో ఉన్నారు. కాని ధార్మిక బోధనల పట్ల ఎలాంటి అవగాహనను కల్గి లేరు. లేదా ఉలమాలకు భయపడుతున్నారు. పెరుగాంచిన ధార్మిక పండితులే సామాన్య ప్రజానికాన్ని తప్పుడు మార్గంలో నడిపిస్తున్నారు.

కావున రమజాన్ మాసపు చివరి దశకంలో ఎంతో సహనాన్ని ప్రదర్శిస్తూ, దుఆలు చేస్తూ, నవాఫిల్ నమాజ్‌లు సల్పుచూ, ప్రాయశ్చిత్తములు, పాశ్చాత్తాపములు చేందుతూ, సత్కార్యములను కొనసాగిస్తూ, ఎల్లప్పుడు నిష్టాపరతను అనుసరించెదని ప్రతిజ్ఞ చేస్తూ , నరకం నుండి దూరముగా ఉంటూ, స్వర్గాన్ని పొందుటకు ప్రయత్నించు వారలము కావలెయును.

మనం ఈ రమజాన్ మాసం నుండి లబ్ది పొందుతూ, అల్లాహ్ తాలా తెల్పినట్లుగా వ ఉజ్‌లిఫతిల్ జన్నతు లిల్ ముత్తఖీన్ (అష్షురా: 91) అనగా, నిష్టాపరులకు స్వర్గం దగ్గరికి చేయబడును. దూరం చేయబడదు. అని తెలుపబడిన వారిలో పరిగణింపబడాలి. హాజ మా తుఅదూన లికుల్లి అవ్వాబిన్ హాఫీజ్ (ఖాఫ్: 33). అనగా మీకు వాగ్దానం చేయబడింది ఇదియే. ఈ వాగ్దానం అల్లాహ్ ముందు మోకరిల్లు ప్రతి వ్యక్తికి, తమ సత్కార్యములను పరిరక్షించువారికి వర్తించును. అదే విధముగా అల్లాహ్ తాలా అనుగ్రహించినటు వంటి ధర్మశాస్త్రానికి అనుగుణముగా నడుచుకొనువారికి కూడ ఈ వాగ్దానం వర్తించును. కావున మనలోని ప్రతి ఒక్కరు ఈ రమజాన్ మాసంలో అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విధముగా నడుచుకొనుటకు ప్రయత్నించవలెను. ఈ చివరి దశకంలో కూడ ఈ శుభములను పొందుతూ, దేవుని ప్రీతిని పొందుతూ, అతని స్వర్గంలో ప్రవేశించు వారిగా మనలను అల్లాహ్ తీర్చిదిద్దునుగాకా!. సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కూడ కల్పించుగాకా!.

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

నేడు మరల నేను జుమా నమాజ్ తరువాత కొన్ని పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను. చాలా బాధాకారమైన విషయమేమనగా, నేను గత జుమాలో మన ఒక అహ్మదీయ్య సోదరుడు గౌ॥ షేక్ సయీద్ అహ్మద్ గారు తమ కిరాణం దుకాణం వద్ద కూర్చున్న సమయంలో వారు అహ్మదీయులు అయినందున శత్రుత్వముతో వారిని తుపాకితో కాల్చినారు. వారు చాలా తీవ్రమైన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, కావున దుఆ చేయమని కోరినాను. కాని వారు ఆసుపత్రిలో 12 రోజులు చికిత్స పొందినప్పటికి ప్రాణాలు కాపాడుకోలేక పోయారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. అలా వారు కూడ అమరులైనారు. ఈ అమరుడు కూడ తన నవయవ్వంలోనే తన రక్తంను ధారపోసెను. వారికి 42 సంవత్సరాలు. గత సంవత్సరమే వారికి వివాహం జరిగింది. వారు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలోనే వారికి తొలిసారిగా కుమారుడు జన్మించాడు. వీరు కొంత సమయం స్పృహలోకి వచ్చినప్పుడు మీకు కుమారుడు జన్మించినాడని వారికి తెలియజేయడం జరిగింది. కాని వారు ఎలాంటి భావాలను వ్యక్తపర్చలేక పోయారు. కాని వారి కన్నుల నుండి కన్నీరు మాత్రం కారసాగాయి.

ఈ అమరుని కుటుంబంలో నుండే అనగా షేక్ సయీద్ గారి కుటుంబంలో నుండే గతంలో కూడ ముగ్గురు అమరులైనారు. వారి తండ్రి గారైన షేక్ బషీర్ గారికి అహ్మదీయులైనందున శత్రుత్వంతో విషం ఇచ్చి చంపడం జరిగింది. అలా వారు అమరులైనారు. మరల వారి సోదరుడు షేక్ ముహమ్మద్ రఫీఖ్ గారు మరియు వారి మామ గారైన ప్రొఫేసర్ డాక్టర్ షేక్ ముబష్షిర్ అహ్మద్ గార్లను కూడ తుపాకితో కాల్చి చంపడం జరిగింది. షేక్ ముబష్షిర్ అహ్మద్ గారిని ఈ సంవత్సరపు ప్రారంభములోనే కాల్చి చంపడం జరిగింది. ఇలా వీరు అమరులైనారు.

షేక్ సయీద్ గారు కూడ చాలా సున్నిత స్వభావం గలవారు. ఎల్లప్పుడు వారి ముఖములో చిరునవ్వు కనిపించేది. ఎంతో స్వచ్ఛమైన ధార్మిక సేవకుడు. ధార్మిక ప్రచారంలో ఎంతో ఉత్సాహంను ప్రదర్శించే వారు. 1990లో మౌల్వీలు వీరికి వ్యతిరేకముగా వ్యాజ్యమును మోపడం జరిగింది. ఫలితముగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత పూచికత్తుపై బయటికి వచ్చారు. నేను ముందుగా తెల్పినట్లుగా వారి జ్ఞాపకార్థం వారి భార్య, వారి కుమారుడు, 72 సంవత్సరాల వారి తల్లి ఉన్నారు. ఈ వృద్ధాప్యంలో వారికి ఇది చాలా పెద్ద బాధ. వీరందరి కొరకు దుఆలు చేయండి.

గత జుమాలో నేను ఇద్దరు అమరులను గూర్చి ప్రస్తావించాను. వారిలో డాక్టర్ మన్నాన్ సిద్ధీఖ్ గారి ప్రస్తావన వారి ప్రాంతంలో వారికి ఉన్నటు వంటి పరిచయం, వారి సేవలను ఉద్దేశించి చేయడం జరిగింది. పైగా మీర్‌పూర్ జిల్లా కూడ చాలా పెద్ద జిల్లా. ఆ జిల్లాలో జమాఅత్‌లు కూడ అధికముగా గలవు. అందుకు భిన్నముగా నవాబ్‌షా జిల్లా చిన్నది. ఎవరితో ఏ విధముగా వ్యవహరించాలనేది అల్లాహ్ తాలాయే బాగుగా ఎరుగును. మొత్తానికి ఇరువురు అమరుల స్థానాన్ని పొందినారు. గత కొన్ని రోజులుగా నికు కొన్ని వారి పట్ల విచారణ తెల్పు వ్రాసినటువంటి

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

కొన్ని ఉత్తరాలు అందినాయి. వాటిలో ఒక చదువుకున్న పేరుప్రఖ్యాతలు గల వ్యక్తి కేవలం డాక్టర్ గారి ఇక్కరి పట్లనే విచారణ వ్యక్తం చేస్తూ వ్రాయడం జరిగింది. వాస్తవానికి నా వద్ద విచారణ వ్యక్త పర్చవలసి యున్నచో ఇరువురి పట్ల విచారణ వ్యక్త పర్చవలసి ఉండాలి. సేట్ సాహెబ్ గారితో కూడ నాకు పరిచయం గలదు. మౌనంగా ఉండేవారు, తమ బాధ్యతలను నెరవేర్చేవారు. ధార్మిక ఉత్సాహం, ఉద్రేకములు కల్గి యున్నటువంటి సేవకులు. నేను నౌబాషా ప్రాంతానికి ఎప్పుడు వెళ్ళిన కూడ, నేను చాలా సార్లు అక్కడికి వెళ్ళాను. ప్రత్యేకించి వారు నన్ను కలుసుకొనుటకు వచ్చేవారు. మీటింగ్‌లు ఏర్పాటు చేసేవారు. జమాఅత్ కార్యక్రమాలలో సలహాలు తీసుకునేవారు. ఆపై వాటిపై ఆచరించుటకు ప్రయత్నించేవారు. మొత్తానికి నేను వారి విషయంలో కొంత వివరణ ఇవ్వదలిచాను.

ఈ రోజు రెండవ పరోక్ష జనాజ నమాజ్ కూడ చదువించబడును. ఆ జనాజ మన సిరియాకు చెందిన సోదరి అయినా మర్వల్ ఘాలుల్ సాహెబా గారిది. వీరు నడుచుకుంటూ వెళ్ళుచుండగా వెనుక నుండి ట్రక్ లేదా మరేదో ఒక వాహనం తగిలింది. కొన్ని రోజుల వరకు వీరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారు. కాని చివరికి మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వీరికి 24 సంవత్సరాల వయస్సు. వీరు కూడ మన అరబి వెబ్‌సైట్‌లోని అజ్ విబత అనిల్ ఈమాని అనే కార్యక్రమములో ఎంతో కృషితో సేవలందించేవారు. వారు అన్ని రకాల కఠిన పనులన్ని ఆ కార్యక్రమాల కోసం చేశారు. అదే విధముగా అల్ ఇస్లామ్ వెబ్‌సైట్‌లో కూడ జకాత్ అనే అంశంపై ఆంగ్లంలో వ్రాయబడిన ఒక పుస్తకాన్ని అరబి బాషలోకి అనువాదించారు. ఈ పుస్తకపు అనువాదం పూర్తి అయిన తరువాత వాస్తవానికి వీరు దానిని పుస్తక రూపం దాల్చునట్లు చేయుటకు ప్రిటింగ్ ప్రెస్‌కు వెళ్ళుచున్నారు. అలా మార్గమధ్యలోనే ప్రమాదానికి గురైనారు. ఎంతో ఉత్తమురాలు. నిష్టాపరత గలవారు, సేవా దృక్పథంను కల్గి ఉన్నవారు. నాకు ధార్మిక సేవచేయు భాగ్యము లభించాలని పదే పదే ఆశించేవారు. వారి కాబోయే భర్త ముహమ్మద్ మిలిస్ గారు ఇక్కడే ఎం.టి.ఏ అల్ అరబియాలో సేవలందిస్తున్నారు. త్వరలోనే వారి వివాహం జరుగవలసి యుండెను. మొత్తానికి అల్లాహ్ విధి. అల్లాహ్ తాలా వారిని కనికరించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!, వారి కుటుంబీకులకు సహనంను, ఓర్పును ప్రసాదించుగాకా! .

మరల మూడవ పరోక్ష జనాజ కూడ చదువించబడును. ఈ జనాజ కూడ సిరియాకు చెందిన సామి ఖజఖ్ గారిది. వీరు కొన్ని రోజుల క్రితమే మృతి చెందారు. వీరు కూడ ఫలస్తీన్‌కు చెందిన ఒక స్వచ్ఛమైన అహ్మదీయ మిత్రులు ఖజర్ ఖజఖ్ గారి కుమారులు. యవ్వనంలోనే వీరు చాలా ఉత్సాహంను ప్రదర్శించారు. 1996లో జల్సా సాలాన ఇంగ్లాండ్‌లో పాల్గొనుటకు వచ్చారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలాతో భేటి అయింది. హుజూర్ రహ్మహుల్లాహ్ గారి కరుణామయమైన శైలిని చూసి వీరి విశ్వాసం మిక్కిలి పటిష్టమైనది. అలా వారు జల్సా నుండి తిరిగి ఇంటికి వెళ్ళిన తరువాత వారి ఒక భవనంను ఎలాంటి కిరాయి తీసుకోకుండా జమాఅత్ అవసరాలకు ఇవ్వడం జరిగింది. నేను జమాఅత్ కొరకు ఇస్తున్నాను కావున కిరాయి తీసుకొను అని తెల్పేవారు. వీరు జల్సాలో పాల్గొన్న తరువాత అహ్మదియ్యత్ అనగా ఏమిటి? అనే విషయం వీరికి తెలిసిందని చెప్పుకొచ్చేవారు. ఎంతో పుణ్య స్వభావులు, కలసిమెలసి ఉండేవారు. పేదలకు సహాయం చేసేవారు. అల్లాహ్ తాలా వీరి స్థాయిని కూడ పెంచుగాకా!. వీరి సంతానానికి కూడ అహ్మదియ్య అభరణముతో సుందరీకరించుగాకా!, జమాఅత్‌లో చేరునట్టి భాగ్యము వారికి కూడ లభించుగాకా! .

## జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో

## ప్రవేశ ప్రకటన

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1906లో "ధార్మిక శాఖ"ను ప్రారంభించిరి. అనంతరం అది జామిఅ అహ్మదియ్య (ధార్మిక కళాశాల)గా మారెను. ధార్మిక పండితులను, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుట దీని ఉద్దేశము. గత 114 సం॥ల నుండి ఈ జామిఅ నుండి వందలాది పండితులు, ముబల్లిఘీన్లు విద్యాభ్యాసం చేసి దేశ, విదేశాలలో ప్రచార బాధ్యతలు అందించిరి. నేటికి కూడ అందించుచున్నారు. అల్‌హందులిల్లాహ్. ఇన్షాఅల్లాహ్ ఈ పరంపర సదా కొనసాగును. ఈ పరంపరను కొనసాగించుటకు ప్రతి సం॥ జామిఅ అహ్మదియ్యలో విద్యార్థులకు ప్రవేశం కల్పించబడును. కనుక ప్రవేశము కొరకు ఉత్తరము వ్రాసి ప్రవేశ పరీక్ష Model Papers & Pattern తెప్పించుకోగలరు. తమ ప్రాంత ముబల్లిఘ్/మువల్లిమ్ గారితో పాఠ్యాంశము ప్రకారము మంచిగా సిద్ధము కాగలరు. ప్రవేశ నిబంధనలు ఇట్లు గలవు.

**(1)** ఔత్సాహికుడు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణుడగుట అనివార్యము. 10వ తరగతిలో కనీసం 50% మార్కులు పొందిన విద్యార్థులకే ప్రవేశము లభించును.

**(2)** ప్రవేశ పత్రమును జాగ్రత్తగా పూరించి 15 జూలై 2020 వరకు ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌కు రిజిష్టి ద్వారా పోస్టు చేయవలెను. జామిఅ అహ్మదియ్య కార్యాలయము ప్రవేశ పత్రమును నిశితంగా పరిశీలించి ఔత్సాహిక విద్యార్థనికి వ్రాతపూర్వకముగా లేదా ఫోన్ ద్వారా సమాచారమందించును. సమాచారము అందిన యెడల 1 ఆగస్టు 2020 వరకు ఖాదియాన్ చేరవలెను.

**(3)** 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి వయసు 17 సం॥లు, ఇంటర్మీడియేట్ ఉత్తీర్నులైన వారికి 19 సం॥లు మించరాదు. వయసు విషయములో పవిత్ర ఖుర్‌ఆన్ (హుఫ్ఫాజ్) కంఠస్తులకు మినహాయింపు ఇవ్వబడును.

**(4)** ప్రవేశ ఓత్సాహికులకు 3 ఆగస్టు 2020 తేదీన ఉ॥ 9 గం॥లకు జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో వ్రాత పరీక్ష నిర్వహించబడును. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, ఇస్లాం, అహ్మదియ్యత్, ధార్మిక విషయములు, అరబ్బీ, ఉర్దు, గణిత శాస్త్రము, అంగ్లము, జనరల్ నాలెడ్జ్ మొ॥ గురించి సంక్షిప్త ప్రశ్నలు ఇవ్వబడును. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్‌వ్యూ నిర్వహించబడును. అందులో పవిత్ర ఖుర్‌ఆన్ నాజిరహ్, ఉర్దు పుస్తకము, ఆంగ్ల పత్రిక చదివించబడి వినబడును. ఇంకా ధార్మిక విషయములు, జనరల్ నాలెడ్జ్, విద్యార్థిని ఆసక్తి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగబడును.

**(5)** ఇంటర్‌వ్యూలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నూర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించబడును. వైద్య పరీక్షలో సంతృప్తికర నివేదిక వచ్చిన ఔత్సాహికులకు జామిఅలో అహ్మదియ్యలో షరతులతో కూడిన ప్రవేశము కల్పించబడును. అనంతరం ఎప్పుడైనా విద్యార్థి జామిఅ అహ్మదియ్య విద్యాభ్యాస సమయములో అనాసక్తి, నిర్లక్ష్యము లేదా జామిఅ అహ్మదియ్య, హాస్టల్ నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించినచో అతన్ని జామిఅ నుండి తొలగించబడును.

**(6)** గౌ॥ అమీర్లు, అధ్యక్షులు, ముబల్లిఘీన్లు, మఅల్లిమీన్ గార్లతో మనవి చేయునది ఏమనగా మంచి, నిపుణులైన విద్యావంతులు, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుటకు చురుకైన, ప్రతిభ గల, ధార్మిక సేవ చేయు ఉత్సాహము, సత్కార్య స్వభావము గల విద్యార్థులను ఎంపిక చేసి ప్రవేశ పాఠ్యాంశము ప్రకారము మంచిగా చదివించి నిర్ణీత తేదీన ఖాదియాన్‌కు పంపగలరు.

**సంప్రదింపులకు ఫోన్ నంబర్లు:**

01872-500102, 09646934736, 09463324783

**సూచన:** ప్రవేశ పత్రములో ఔత్సాహిక విద్యార్థి తన టెలిఫోన్ నం. లేదా మొబైల్ ఫోన్ తప్పక వ్రాయవలెను. ఇటులనే తమ జమాఅత్ అధ్యక్షుల వారి టెలిపోన్ నం., మొబైల్ నం. కూడ వ్రాయవలెను.

(ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్)

27 మే బుదవారం 2015

(మిగిలిన రిపోర్ట్)

ఎలాక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మస్జిద్ బైఅత్ అల్ వాహిద్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రసారం చేసింది.

బిల్డ్ పత్రిక మస్జిద్ బైఅతుల్ వాహిద్ ప్రారంభోత్సవాన్ని గూర్చి ఈ విధముగా వార్తను ప్రచురించినది.

(ఈ పత్రిక జర్మనికి చెందిన ప్రముఖ దిన పత్రిక. ఈ పత్రిక తన ప్రాంతపు సంచికలో మస్జిద్ ప్రారంభోత్సవమును గూర్చి వార్తను ప్రచురిస్తూ ఈ విధముగా వ్రాసింది.)

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ యొక్క 64 సంవత్సరల వయస్సు గల ఆధ్యాత్మిక మార్గదర్శకులు ఖలీఫా మిర్జా మస్రూర్ అహ్మద్ లండన్ నుండి విచ్చేసారు. లార్డ్ మేయర్ ఈ విధముగా అన్నారు. ప్రారంభములో ప్రజలు భయాందోళనలకు గురయ్యేవారు. కాని అభిప్రాయాలను మరియు సంబంధిత వ్యక్తులతో సంప్రదింపులు జరిపిన తరువాత ఆ భయాందోళనలను అతి త్వరగా దూరము చేయుటలో విజయము సాధించాము. మరల వారు ఇలా వ్రాసారు: అక్కడ 127 వివిధ జాతుల వారు మరియు 20 మతాలకు, వర్గాలకు చెందిన స్వతంత్రాభావాలు గలవారు మరియు ధర్మమును ప్రోత్సహించువారు పాల్గొన్నారని మేయర్ గారు తెలిపారు. మత సామరస్యము ఒక చాలెంజ్. ప్రతి రోజు మనం దీనిని ఒక క్రొత్త కోణంలో ఎదుర్కొవలసి ఉంటుంది. ఒకరు మరొకరితో కలసి మెలసి, ఒకరు మరొకరిని గౌరవించుకుంటూ రాగద్వేషాలను తగ్గించుకోవచ్చును.

పరిశుద్ధ ఆత్మీయులు మిర్జా మస్రూర్ అహ్మద్ గారు ఈ విధముగా తెల్పినారు: ఇక్కడ ఎలాంటి ప్రాపంచిక వస్తువులు విక్రయించబడవు. ఇప్పుడు ఇది దేవుని గృహము. ఇకపై ఇక్కడ అత్యున్నతమైన, అందమైన సుగుణాలను మాత్రమే ప్రదర్శించడం జరుగుతుంది. ప్రేమా, సోదరభావం, సానుభూతి, ఈ గృహము నుండి వ్యాపింపబడును. మేము మానవులందరి కొరకు, ఆపదలో ఉన్నవారి కొరకు సహకరించుటకై ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాము. ఈ మస్జిద్ కూడ మానవజాతికి మరియు అన్ని రకాల మతాల కొరకు ఎల్లప్పుడు తెరచియే ఉంటుంది.

కాని వారు మరల వారు ఈ విషయాన్ని కూడ తెలియజేశారు. ఒకవేళ ఎవరైన మా మధ్యలో అశాంతిని కల్గించుటకు ప్రయత్నించినచో మేము తప్పకుండా దేశ చట్టాలను అనుసరించి వారిపై తప్పకుండా చర్యలు తీసుకొంటాము. ప్రపంచానికి పీడనం సృష్టించు వారు, తీవ్రవాద కార్యకలాపాలు నిర్వహించు వారి అవసరం లేదు. శాంతియుత వాతవరణం అనునది ఒక గొప్ప సంపద మరియు సంతృప్త భావన.

ఈ పత్రిక ఈ వార్తతో పాటు మస్జిద్ యొక్క చిత్రము మరియు హుజూర్ అన్వర్ గారి చిత్రమును కూడ ప్రచురించినది.

హనాఉకు చెందిన హనాఉవేర్ అన్‌జైగెర్ అనుఒక ప్రాంతీయ పత్రిక 29 మే 2015 నాటి ప్రచురణలో సుమారు సగం పుటలో వార్తను ప్రచురించింది.

విశ్వాసుల కొరకు ఒక గొప్ప రోజు

ఈ విధముగా వ్రాసారు: ఖలీఫాను వారి అనుచరులు మరియు లార్డ్ మేయర్ గౌరవప్రదముగా పరిశుద్ధులని సంబోధించడం జరిగింది. వారు ఈ విషయమును తెలిపారు. జమాఅత్ ఒక శాంతియుత సంస్థ, ఈ జమాఅత్ యొక్క ముఖ్యమైన నినాదం అందరిని ప్రేమించు– ఎవ్వరిని ద్వేషించకు. రెండు వందలకు పైబడిన అతిథులు మరియు ఇదే సంఖ్యకు సరిపడు వారి అనుచరుల ముందు ఇంగ్లాండ్‌ను విచ్చేసిన ఖలీఫా మతాల మధ్య సంధి, సమతూల్యత ఉండాలని ఉపదేశించారు. మానవ సేవ చేయడవమే అహ్మదీయ ముస్లింల ప్రథమ కర్తవ్యము. వారి మస్జిద్‌లు, కేంద్రాలు ముస్లిమేతరులకు కూడ తెరిచి ఉండవలెను. కాని ప్రతి ప్రాపంచిక అధికారి బాధ్యత ఏమనగా, వారు అన్ని రకాల ప్రార్థన స్థావరాలను కాపాడవలెను. వారు క్రైస్తవులైనను, యూదులైనను, ముసల్మానులైనను, బుద్ధులైనను మరియు అన్య మతస్థులైనను.

హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారిట్లు తెల్పినారు: ప్రపంచానికి యుద్ధాలు, లాభాపేక్షత, తీవ్రవాదాలు అవసరం లేదు. ప్రపంచానికి ప్రేమా, సహనం, ఓర్పు మరియు శాంతియుత వాతవరణమే కావాలి. ఆ తరువాత జమాఅత్ యొక్క న్యాయ విధానాలను, స్కూల్స్ మరియు ఇస్లామీయ బోధనలను మరియు లార్డ్ మేయర్ యొక్క ఉపన్యాసము వంటి వాటిని ప్రచురించడం జరిగింది. అమీర్ గారు మరియు వంద మస్జిద్‌ల సేవకులను గూర్చి ప్రస్తావించడం జరిగింది. ఆదే విధముగా మస్జిద్ యొక్క వివరణలు, ఖర్చులను గూర్చి కూడ తెలియజేయడం జరిగింది.

అదే విధముగా ఈకో పత్రిక మస్జిద్ బైఅతుల్ వాహిద్ యొక్క ప్రారంభోత్సవమును గూర్చి ప్రచురిస్తూ ఈ విధముగా వ్రాసింది:

హేసన్ రాష్ట్రములో విశాలమైన మస్జిద్‌లలో ఒక మస్జిద్ ప్రారంభోత్సవం బుధవారం రోజున జరిగింది. ఆ కార్యక్రమములో జమాఅత్ యొక్క ఆధ్యాత్మిక మార్గ దర్శకులు పాల్గొన్నారు. ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ లండన్ నుండి విచ్చేసారు. ఇది అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు చెందిన మస్జిద్. ముస్లిం వర్గాలలో న్యాయబద్ధత గల మొట్టమొదటి మరియు నేటికి ఏకైక వర్గముగా చేప్పుకోవచ్చును. అలా ఇది క్రైస్తవ వర్గీయులతో సమానతను కల్గి యున్నది. మస్జిద్‌ను గూర్చి తెల్పుచూ అందులో 500ల మంది ఒకేసారి సామూహికముగా ప్రార్థనలు చేసుకోవచ్చునన్నారు. ఖలీఫా నమాజ్ చదువించారు. ఆ తరువాత లార్డ్ మేయర్‌తో కలసి అక్రోట్‌కు చెందిన రెండు మొక్కలను నాటారు. లార్డ్ మేయర్ కెమిన్‌స్కే గారు వారి కోరికను ఈ విధముగా వ్యక్తపరిచారు. అదే మనగా వివిధ ధర్మాలు, వివిధ అభిప్రాయాలు గల వ్యక్తులు తమ తమ అభిప్రాయాల మేరకు ఇతరులను బాగుగా అర్థం చేసుకోనుటలో మరియు ఈర్ష్యను తగ్గించుటలో ఈ మస్జిద్ సహాయకుడిగా నిలువవలెను. అహ్మదియ్య జమాఅత్ తెల్పినట్లుగా జుమా ప్రసంగం జర్మనీ బాషలోనే

**హజత్ర్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوۡ تَقَوَّلَ عَلَيۡنَا بَعۡضَ الۡاَقَاوِيۡلِ۔ لَاَخَذۡنَا مِنۡهُ بِالۡيَمِيۡنِ۔ ثُمَّ لَقَطَعۡنَا مِنۡهُ الۡوَتِيۡنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు “నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను” అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసిక్త గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

ఇవ్వడం జరుగుతుంది. ఇది అహ్మదియ్య ముసల్మానులు జర్మనీ వాసులలో కలసిపోవుటకు ఒక నిదర్శనము. హేసిన్ రాష్ట్రములో జమాఅత్‌కు మొత్తం 15 మస్జిద్‌లు గలవు.

హనాఉకు చెందిన మరొక ప్రాంతీయ వార్త పత్రిక హనాఉవెర్ పోస్ట్ మే29, 2015 నాటి పత్రికలో సుమారు సగం పుటలో ఈ వార్తను ప్రచురించినది.

ఖలీఫా ఆగమనంతో కన్నీల్లు, మస్జిద్ ప్రారంభోత్సవ కార్య క్రమములో భావోద్వేగానికి గురి కావడం.

నవీద్ అహ్మద్ అనే ఒక నవయువకుడిని ఆధారము చేసుకొని ఈ విధముగా ప్రచురించడం జరిగింది. ఖలీఫాను ఒక్కసారైన చూడవచ్చునని భావించి ఈ యువకుడు ఫ్రాంక్ ఫర్ట్ నుండి వచ్చి స్వచ్ఛందముగా సేవలందించడం జరిగింది. లేనిచో ఆ యువకుడికి అవకాశం లభించేది కాదు. అహ్మదియ్య జమాఅత్ సభ్యులకు వారి అంతర్జాతీయ్య మార్గదర్శకుని పర్యటన చాలా ప్రాధాన్యతను కల్గి ఉంటుంది. ఒక నవయువకుడు ఈ విధముగా తెల్పినాడు. ఇక్కడే ఉండడం, వారిని చూడడం నాకు అన్నింటి కన్న ముఖ్యం. ఇది చాలా భావోద్వేగంతో కూడుకున్నది. ఖలీఫాను దేవుడే నియమిస్తాడు అనునది మా విశ్వాసం. మస్జిద్‌లో నమాజ్ సల్పుచున్నప్పుడు , తమ మార్గదర్శకుడి వెంట నూతన మాట్‌పై మోకరిల్లుతు, తమ దేవునితో సంభాషిస్తున్నప్పుడు అనేక మంది కన్నుల నుండి కన్నీరు కారసాగాయి. మరల పత్రికలో మస్జిద్‌ను గూర్చిన వివరణ మరియు అతిథులను గూర్చి వ్రాయడం జరిగింది. కార్యక్రమము కొనసాగుతున్నప్పుడు అనేక మంది అతిథులు పాల్గొన్నారు. ఖలీఫా తమ ప్రసంగంలో ఈ విధముగా తెల్పినారు: ఇక్కడి వారిని చూసినచో విశాల హృదయులని అర్థమవుతుంది. ఇక్కడ మాకు స్వాగతం పలుకుచున్నారు. అక్కడ ఒక ప్లేక్సీలో దేశాన్ని ప్రేమించడం విశ్వాసంలో భాగమే అని కూడ వ్రాసి ఉంది. ఈ అంశంపైనే మిర్జా మస్రూర్ అహ్మద్ గారు తమ ప్రసంగాన్ని ఇచ్చారు. అహ్మదియ్య ముస్లింలు ఉన్నత సుగుణాలను కల్గి యున్నారు. మేము సహాయం చేయుటకు సిద్ధముగా ఉన్నాము. పొరుగు వారి పట్ల శ్రద్ధను చూపెదము. మేము ఒక సోదరభావంతో కూడిన ప్రేమాను రాగాల వాతవరణంను నెలకొలపాలని భావిస్తున్నాము. ఎలాంటి అశాంతిని నెలకొల్పము. ఖలీఫా గారు హనాఉ లోని మస్జిద్ నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెల్పినారు. ఆ తరువాత లార్డ్ మేయర్ గారి ఉపన్యాసంను గూర్చి ప్రచురించడం జరిగింది.

జెలెన్‌హాఉసీర్ నెహు జైతుంగ్ పత్రిక

జర్మనిలోనే అత్యంత సుందరమైన ఆల్డి

ఆల్డి ఎంతో గొప్ప సూపర్ మార్కెట్‌గా ప్రసిద్ధి చెందినది. ఇప్పుడది మస్జిద్‌గా పరివర్తనం చెందినది. పైగా జర్మనిలోనే చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది.

గతంలో ప్రజలు ఇక్కడ నిత్యవసర వస్తువుల కొనుగోళ్ళ కోసం వచ్చేవారు. కాని నేడు ఇక్కడ డబ్బులతో కొనుగోలు చేయలేని వాటిని అందించబడును. ముస్లిం ధార్మిక వ్యవస్థకు చెందిన అహ్మదియ్య జమాఅత్ ఆధ్యాత్మిక మార్గదర్శకులు మరియు ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు పై పదాలతో కూడిన తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రార్థనల కోసం ప్రజలు ఏకమవుచున్న ఈ ప్రాంతం గతంలో ఒక సూపర్ మార్కెట్‌కు చెందినదని గుర్తుచేస్తూ మస్జిద్‌ను మరియు అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి సంక్షిప్తముగా పరిచయం చేశారు.

ఆర్.టి.ఎల్ టెలివిజన్ చానల్ మే 29, 2015 నాటి సాయంత్రం హుజూర్ అన్వర్ గారి సంక్షిప్త ఇంటర్వూను ప్రసారం చేసింది.

ఆ చానల్‌లో 2 నిమిషాల 23 సెకన్లతో కూడిన ఒక వార్తను ఆ రోజే ప్రసారం చేయడం జరిగింది. ఆ వార్తలో మస్జిద్ ప్రారంభోత్సవ దృశ్యాలు, జమాఅత్ సభ్యులు, నజీం చదువుతున్న బాలికలను చూపించడం జరిగింది. అదే విధముగా హుజూర్ గారు కార్యక్రమానికి చేరుకోవడం, కార్యక్రమములో పాల్గొనడం, నమాజ్ చదువించు దృశ్యాలను కూడ ప్రసారం చేయడం జరిగింది. ఆపై మేము ప్రపంచము మొత్తంలో, యూరప్‌లో మస్జిద్‌లు నిర్మిస్తాము, ఇదే మా లక్ష్యము. ప్రపంచానికి స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను తెలియపరచాలనే మేము ఆశిస్తున్నాము అని ప్రసంగించిన హుజూర్ గారి క్లిప్‌ను కూడ ప్రసారం చేయడం జరిగింది. అంతేగాకుండా అక్కడ గతంలో సూపర్ మార్కెట్ ఉండేదని ప్రస్తుతం అది మస్జిద్‌గా మారిందని కూడ తెలుపడం జరిగింది.

ఈ మస్జిద్ ప్రారంభోత్సవంను గూర్చి మొత్తం 50 వార్తలు ప్రచురించ బడ్డాయి. అనేక వార్త పత్రికలు ప్రరంభోత్సవానికి ముందు రోజు కూడ ప్రారంభోత్సవం జరుగబోతుందని వార్తలు కూడ ప్రచురించాయి. మరల ప్రారంభోత్సవం తరువాత వార్తలు ప్రచురించాయి.

28మే గురువారం 2015

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 4గంటల 30 నిమిషాలకు విచ్చేసి ఫజర్ నమాజ్ చదువించారు. నమాజ్ చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి తిరిగి వెళ్ళారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయ ఉత్తరాలను మరియు ప్రపంచ నలు మూలల నుండి వచ్చినటు వంటి నివేదికలను, లేఖలను పరిశీలించారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జర్మనీ పర్యటణలో ఉన్నంతకాలం ప్రపంచములో గల అనేక జమాఅత్‌ల నుండి ప్రతిరోజు ఫాక్స్, ఇ మెయిల్ ద్వారా లేఖలు, నివేదికలు చేరుకునేవి. అదే విధముగా ఇక్కడి జర్మని దేశంలోని వివిధ జమాఅత్‌లకు చెందిన సభ్యుల నుండి కూడ వందల సంఖ్యలో లేఖలు చేరుకునేవి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఏ రోజు ఉత్తరాలను ఆ రోజు చూసేవారు. ఆపై మార్గదర్శకాలు చేసేవారు.

జొహర్ నమాజ్ సమయం వరకు హుజూర్ అన్వర్ వివిధ శాఖలకు చెందిన కార్యాలయ కార్యక్రమాలను చక్కబెట్టుటలో నిమగ్నమైపోయారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మధ్యాహ్నం 2 గంటలకు జొహర్ మరియు అసర్ నమాజ్‌లను కలిపి చదువించారు. నమాజ్ చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తన నివాసానికి తిరిగి వెళ్ళారు.

మధ్యాహ్నం వేళలో కూడ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినిస్రిహిల్ అజీజ్ గారు అనేక శాఖలకు చెందిన కార్యాలయాల పనులను చక్కబెట్టుటలోనే నిమగ్నమైపోయారు.

వివిధ కుటుంబాలతో భేటి:

కార్యక్రమము ప్రకారం సాయంత్రం 6 గంటలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయానికి చేరుకొని, వివిధ కుటుంబాలతో, వ్యక్తులతో భేటి అయ్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నేటి సాయంత్రపు ఈ కార్యక్రమములో 45 కుటుంబాలకు చెందిన 137 సభ్యులతో పాటు, వ్యక్తిగతంగా భేటి అయినా 27 సభ్యులను కలుపగా మొత్తం 164 మంది సభ్యులు ప్రియమైన హుజూర్ గారితో భేటి అయ్యే భాగ్యాన్ని పొందారు. ఈ సభ్యులందరు తమ తమ కుటుంబాలతో, వ్యక్తి గతంగా వచ్చినవారు వ్యక్తి గతంగా హుజూర్ అన్వర్ గారితో ఫోటో దిగే అదృష్టాన్ని కూడ పొందారు.

నేడు భేటి అయ్యే భాగ్యమును పొందిన ఫ్రాంక్‌ఫర్ట్ జమాఅత్ సభ్యులు మరియు వారి కుటుంబాలతో పాటు ఈ క్రింది జమాఅత్‌లకు చెందిన సభ్యులు కూడ ఉన్నారు.

కోలెన్, మార్‌బుర్గ్, స్టాడే, ట్రియెర్, బోఖోల్ట్, హట్టెర్‌షేయిమ్, ఆలెన్, అహాఉస్, ఫ్రిఎడ్‌బెర్గ్, ఫ్రియిన్‌షేయిమ్, నెహాఫార్న్, వాల్డ్‌షుట్, విఎరసెన్, క్రేఉజ్‌నచ్, ఎర్‌ఫుర్ట్‌లు.

అవ్‌సాంగ్‌బర్గ్, మ్యూనిఖ్, కాసిల్, కోబులన్జ్ మరియు వేజ్‌బాన్ నుండి విచ్చేసిన కుటుంబాలు మరియు సభ్యులు కూడ భేటిలో పాల్గొన్నారు. వీరందరు తమ ప్రియతమ ఖలీఫాను కలుసుకొను భాగ్యాన్ని పొందారు. ప్రతి ఒక్కరు ఆ శుభప్రదమైన క్షణాల నుండి శుభములను పొందుతూ బయటికి వచ్చారు. అనారోగ్యులు స్వస్థత పొందుటకై దుఆలు పొందారు, వివిధ సమస్యలు, ఇబ్బందులలో చిక్కుకున్న వారు, వారి బాధలు దూరమై పోవుటకు దుఆల కోసం అభ్యర్థనలు చేసుకున్నారు. మనస్సుతృప్తిని పొంది చిరునవ్వు చిందిస్తున్న ముఖముతో బయటికి వచ్చారు. కొందరు వారి వారి వ్యాపారాలలో మరియు ఇతర విషయాలలో మార్గదర్శనంను కూడ పొందారు.

విద్యార్థిని విద్యార్థులు తమ ఉన్నత విద్యలో మరియు పరీక్షలలో సఫలీకృతులు కావడం కోసం తమ ప్రియతమ ఖలీఫా గారి దుఆలను పొందారు. మొత్తానికి ప్రతి ఒక్కరు తమ ప్రియతమ ఖలీఫా నుండి దుఆలను పొందారు. వీక్షించాలనే నీరిక్షణ తీరిపోయింది. ఈ శుభప్రదమైన కొన్ని క్షణాలు వారికి శాశ్వతమైన దాహార్తిని తీర్చాయి.

పాకిస్తాన్ నుండి వచ్చినటు వంటి ఒక కుటుంబము భేటి అయిన తరువాత కార్యాలయం నుండి బయటికి వచ్చినప్పుడు వారి కన్నులలో కన్నీరు నిండి యున్నాయి. పైగా మహిళ ఏకాధాటిగా రోదిస్తూనే ఉండి పోయింది. ఆ మహిళ "నాకు జ్ఞానం వచ్చినప్పటి నుండి నేను హుజూర్‌ను కేవలం టీ.విలోనే చూశాను. నేడు జీవితంలో మొదటి సారిగా ఇంత సమీపంలో నుండి హుజూర్‌ను చూచు భాగ్యము లభించినది. ఇవి కొన్ని క్షణాలే అయినను హుజూర్ అన్వర్‌ను చూసినప్పుడు నాకు కల్గిన అనందాన్ని తెలియజేయుటకు నా వద్ద పదాలు లేవు. కొన్ని క్షణాలు హుజూర్ అన్వర్ సమీపంలో నిలబడు అవకాశం లభించినది." అని తెలిపారు. అల్లాహ్ తాలా ఈ అదృష్ట్యాన్ని ఆ కుటుంబానికి అందించుగాకా!.

తమ ప్రియతమ ఖలీఫాను చూసిన వారందరు ధన్యులు. పైగా వారికి అతి సమీపంగా వీక్షించుభాగ్యము లభించినది. ఈ శుభప్రదమైన కొన్ని క్షణాలు వారి జీవన భృతిగా మారాయి. వారి జీవితమంతయు ఒకవైపు, ఈ శుభప్రదమైన కొన్ని క్షణాలు మరొకవైపు. వాటికి ఎలాంటి పరివర్తనం లేదు. ఈ శుభప్రదమైన క్షణాలను గౌరవించు మరియు కాపాడుకొను భాగ్యమును అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. ఇవి కేవలం మనకే కాకుండా మన రాబోవు తరాల వారికి కూడ జీవనభృతిగా నిలచుగాకా!. ఈ క్షణాల శుభాల నుండి మన పిల్లలు కూడ భాగస్వాము లగుదురు గాకా!. మరియు సఫలీకృతులగుదురు గాకా! ఇన్నా అల్లాహ్.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు విద్యాభ్యాసం చేస్తున్న బాలబాలికలకు పెన్నును బహుమానముగా అందజేస్తూ, చిన్న పిల్లలకు చాక్లెట్స్ పంచిపెట్టారు.

ఈ భేటి కార్యక్రమము 8 గంటల 45 నిమిషాలకు పూర్తి అయినది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి చేరుకున్నారు.

ఆమీన్ కార్యక్రమము:

9 గంటల 25 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ ప్రాంగణములోకి ప్రవేశించారు. ఆపై కార్యక్రమమును అనుసరించి ఆమీన్ కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలాబినస్రిహిల్ అజీజ్ గారు 25 మంది బాలబాలికల నుండి పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఒక్కొక్క సూక్తిని విన్నారు. ఆ తరువాత చివరిలో దుఆ చేయించారు.

ఈ క్రింద పేర్కొనబడిన బాలబాలికలు ఆమీన్ కార్యక్రమములో పాల్గొను భాగ్యమును పొందారు.

షుమాఇల్ అహ్మద్ మునీర్, ఫిరాజ్ అహ్మద్ మీర్, అదీల్ అహ్మద్, నౌ రేజ్ అలీ మన్జూర్, జలీస్ అహ్మద్ జఫర్, జాజిబ్ అహ్మద్ జఫర్, జైన్ ముజఫ్ఫర్, కామ్రాన్ అజ్‌హర్ కహ్ల్వాం, అహ్మద్ రహ్మాన్, ఆజీం షహజాద్ షేక్, జీషాన్ అహ్మద్ ఉమర్, సయ్యద్ సఫీర్ అహ్మద్, ఉస్మాన్ ముహమ్మద్, అలీ సఫియ్యాన్ చౌద్రీ, ఆషిర్ అహ్మద్ నాసిర్, అఫ్రా సియాబ్ నసీమ్.

ఆతీక అహ్మద్, మదిహా అత్‌హర్, రానియా అహ్మద్, లాయిబా మలిక్, మష్అల్ అఅవాన్, సుజల్ ఖాన్, ఆఫియా చౌద్రి, అతియ ముల్‌హిం, సఫ్రా నాసిర్.

ఆమీన్ కార్యక్రమములో భాగస్వాములైన ఈ బాలబాలికలు జర్మనీ దేశానికి చెందిన వివిధ జమాఅత్‌లకు చెందిన వారు. అనగా, దరమ్‌స్టాడట్, రైడ్ స్టాడట్, డైట్‌జెన్‌బన్‌చ్ మరియు తాఉనుస్ నుండి వచ్చారు.

ఈ కార్యక్రమము తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను చదువించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి చేరుకున్నారు.

మే29, శుక్రవారం 2015:

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 4గంటల 30 నిమిషాలకు మస్జిద్ చేరుకొని ఫజర్ నమాజ్ చదువించారు. నమాజ్ చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వివిధ శాఖలకు చెందిన అనేక కార్యాలయ విధులను పరిశీలించారు.

ఈ రోజు శుక్రవారం కావున జుమా నమాజ్ చదువుటకు బైతుస్సుబూహుకు సమీపంలో ఉన్నటువంటి ఒక ఆట ప్రాంగణంలో అనగా స్పోర్ట్స్ అండ్ ఫ్రైజైట్‌జెంట్రమ్ కాల్‌బాచ్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడమైనది. ఈ ఆట మైదానం చాలా విశాలముగా ఉన్నది. కావున అందులోని ఒక భాగంలో పురుషులకు, మరొక భాగములో స్త్రీలకు జుమా నమాజ్ చదువుటకు ఏర్పాట్లు చేయడమైనది.

తమ ప్రియతమ ఖలీఫా ఆధ్వర్యములో జుమా నమాజ్ చదువుటకు జర్మనీకి చెందిన వివిధ జమాఅత్‌ల నుండి సభ్యులు, సభ్యురాల్లు ఉదయం నుండే ఆ ఆట మైదానం వద్దకు చేరుకోవడం ప్రారంభించారు. కొందరు కుటుంబీకులు చాలా దూరం ప్రయాణం చేసి అక్కడికి చేరుకున్నారు. కోలెన్ నుండి వచ్చినటు వంటి కుటుంబీకులు 190 కిలో మీటర్ల దూరాన్ని , హాలెండ్ బర్గ్ నుండి వచ్చినటు వంటి కుటుంబీకులు 100 కిలోమీటర్ల దూరాన్ని, కోబలెంజ్ నుండి వచ్చినటు వంటి కుటుంబీకులు 135 కిలో మీటర్ల దూరాన్ని అదే విధముగా బోన్ నుండి వచ్చినటు వంటి

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

కుటుంబీకులు 180 కిలో మీటర్ల దూరాన్ని, కాసల్ నుండి వచ్చినటు వంటి కుటుంబీకులు 200ల కిలో మీటర్ల దూరాన్ని, హంబర్గ్ నుండి వచ్చినటు వంటి కుటుంబీకులు 500 కిలో మీటర్ల దూరాన్ని ప్రయాణించి జుమా నమాజ్ సల్పుటకు చేరుకున్నారు.

మొత్తానికి జుమా నమాజ్ కొరకు మొత్తం 8700 మంది హాజర్ కాగా, అందులో 5500 పురుషులు, 3200 మంది స్త్రీలు ఉన్నారు. జమాఅత్ సభ్యుల ఆగమనం వలన ఒక జన సముద్రముగా తోచుచుండెను.

నేటి జుమా ప్రసంగం అట్టి ఆట మైదానం నుండి ఎం.టి. ఏ ఇంటర్ నేష్నల్ ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ప్రపంచం మొత్తంలో ప్రసారం చేయడం జరిగింది. పైగా ఆ జుమా ప్రసంగాన్ని వివిధ భాషలలో కూడ ప్రత్యక్షముగానే ప్రసారం చేయడం జరిగింది.

1:55 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు బైతుస్సుబూహ్ నుండి ఆట మైదానమైన కాల్‌బాచ్‌కు బయలుదేరినారు. 2 గంటలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఆట ప్రాంగణమునకు చేరుకున్నారు. అక్కడి నుండి జుమా ప్రసంగానిచ్చారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి విశ్వాస భరితమైన ఈ జుమా ప్రసంగం యొక్క సారంశము బదర్ వార పత్రికలో జూన్ 4, 2015 నాటి 23వ సంచికలో ప్రచురించబడింది. మరియు పూర్తి జుమా ప్రసంగాన్ని జూన్ 18, 2015నాటి 25వ సంచికలో ప్రచురించడం జరిగింది.

హుజూర్ అన్వర్ గారి ఈ జుమా ప్రసంగం 3 గంటల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ జుమా నమాజ్‌తో పాటు అసర్ నమాజ్‌ను కూడ కలిపి చదువించారు. నమాజ్ చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తిరిగి బైతుస్సుబూహ్‌కు ప్రయాణించి, అక్కడి నుండి తమ నివాసానికి చేరుకున్నారు.

కుటుంబాలతో భేటి :

ఈ రోజు సాయంత్రం ఈ కార్యక్రమములో 47 కుటుంబాలకు చెందిన 152 మందితో పాటు మరో 34 మంది వ్యక్తి గతముగా అలా మొత్తానికి 186 మంది ప్రియమైన ఖలీఫా గారితో భేటి అయ్యే అదృష్టాన్ని పొందారు.

ఆ కుటుంబ సభ్యులందరు మరియు వ్యక్తిగతముగా పాల్గొన్న వారు కూడ తమ ప్రియతమ ఖలీఫా గారితో ఫోటో దిగే అదృష్టాన్ని పొందారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు విద్యార్థిని విద్యార్థులకు పెన్నును బహుకరిస్తూ, చిన్న పిల్లలకు చాక్లెట్స్ పంచి పెట్టారు.

ఈ భేటి కార్యక్రమము 9గంటల 15 నిమిషాలకు ముగిసింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కొద్ది సమయం కొరకు తమ నివాసానికి వెళ్ళారు.

ఆమీన్ కార్యక్రమము:

9 గంటల 40 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ ప్రాంగణంలోకి చేరుకొని ఆమీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ క్రింద పేర్కొనబడిన 24 మంది బాలబాలికలతో పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఒక్కొక్క సూక్తిని చదువించి, చివరిలో దుఆ చేయించారు.

రిహాన్ అహ్మద్, కామ్రాన్ తాహిర్, బునియామెన్, సాహిల్ కలీం, సుబూర్ అతా ఉల్ ఖుద్దూస్, తఫ్రీద్ అహ్మద్, మబ్రూబర్ అహ్మద్ నాసిర్, షహర్ యార్ అహ్మద్ ఖుర్షీద్, ఫారన్ తాహిర్, ముఅజ్జమ్ జైబ్ రానా, రమీజ్ ఉబైద్, వహబ్ సయీద్, ఆతిఫ్ అహ్మద్ జావెద్, సాఖిబ్ అహ్మద్ జావెద్, నజీబుద్దీన్ ఉమర్ అహ్మద్.

తహమీన బుష్రా హసన్, జోహా సలీం, సబిహా రహ్మాన్, షాఫియా సాఖిబ్ షేక్, తాషిఫా మహ్మూద్, ఫరీహా నుద్రత్ మలిక్, ఆమ్నా ఘఫ్ఫార్ , అమతుల్ ముసవ్విర్ రజ్జాఖ్, హనా కంవల్, ఆలిషియా ఎక్బాల్.

ఆమీన్ కార్యక్రమము తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదువించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి తిరిగి వెళ్ళినారు.

మే 30, శనివారం, 2015

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 4 గంటల 30 నిమిషాలకు ఫజర్ నమాజ్ చదువించారు. నమాజ్ చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి చేరుకున్నారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉత్తరములు, లేఖలు, నివేదికలను పరిశీలించారు. ఆపై తమ స్వహస్తాలతో ఆ లేఖలకు మరియు నివేదికలకు సూచనలు ఇచ్చారు.

వ్యక్తిగత మరియు కుటుంబ సభ్యులతో భేటి కార్యక్రమము:

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 11 గంటల 30 నిమిషాలకు తమ కార్యాలయానికి చేరుకొని, కుటుంబ సభ్యులకు మరియు వ్యక్తి గత సభ్యులతో భేటి కార్యక్రమమును ప్రారంభించారు. నేటి ఈ కార్యక్రమములో 39 కుటుంబాలకు చెందిన 134 మంది సభ్యులతో పాటు 35 మంది వ్యక్తిగతముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో భేటి అయ్యే భాగ్యాన్ని పొందారు. భేటి అయ్యినటు వంటి కుటుంబాలన్ని జర్మనీకి చెందిన 33 జమాఅత్‌లకు చెందినవి. కోలన్ నుండి వచ్చిన కుటుంబాలు 190 కిలో మీటర్ల దూరాన్ని, ఔస్నా బర్గ్ నుండి వచ్చిన కుటుంబాలు 330 కిలో మీటర్ల దూరాన్ని ప్రయాణించి ఇక్కడికి చేరుకున్నారు. ఆ కుటుంబాలకు చెందిన వారందరు మరియు ఇతరులు కూడ భేటి సమయంలో తమ ప్రియతమ ఖలీఫా గారితో ఫోటో దిగే భాగ్యాన్ని కూడ పొందారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కరుణా స్వభావంతో విద్యార్థిని విద్యార్థులకు పెన్నులను బహుకరిస్తూ, చిన్న పిల్లలకు చాక్లెట్స్ పంచిపెట్టారు.

ఈ భేటి కార్యక్రమము మధ్యాహ్నం 2 గంటల 10 నిమిషాల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జొహర్ మరియు అసర్ నమాజ్‌లను కలిపి చదువించారు. నమాజ్‌లు చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి తిరిగి వెళ్ళారు.

కళాశాల మరియు విశ్వవిద్యాలయాలలో విద్యనభ్యర్థిస్తున్న విద్యార్థులతో హుజూర్ అన్వర్ గారి భేటి:

నేడు కళాశాల మరియు విశ్వవిద్యాలయాలలో విద్యనభ్యర్థిస్తున్నటు వంటి విద్యార్థిని విద్యార్థులతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు రెండు వేరు వేరు భేటీలను నిర్వహించారు.

మొదటి కార్యక్రమము విద్యార్థులతో నిర్వహించడం జరిగింది. అందుకు తగిన ఏర్పాట్లు మస్జిద్‌లోని పురుషుల ప్రాంగణంలో చేయడం జరిగింది.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 18 JUN 2020 Issue No. 25.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

కార్యక్రమము ప్రకారం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సాయంత్రం 6 గంటలకు ప్రాంగణంలోకి చేరుకొని విద్యార్థుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమము పవిత్ర ఖుర్ఆన్ పఠముతో ప్రారంభించడం జరిగింది. పఠనము అర్సలాన్ బాజ్వా చేయగా, ఉర్దు అనువాదంను నవీద్ అహ్మద్ గారు చదువి వినిపించారు.

ఆ తరువాత కార్యక్రమము ప్రకారం నేష్నల్ సెక్రటరి తాలీమ్ (జాతీయ విద్యా కార్యదర్శి) గారు వార్షిక నివేదికను చదివి వినిపించారు. నివేదికలో అహ్మదియ్య స్టూడెంట్ అసోసియేషన్‌లో విద్యార్థుల వివరాలు మరియు సంబంధిత అంశాలను ఎప్పటికప్పుడు పొందుపరుస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 70 % మంది విద్యార్థుల వివరాలను పొందుపర్చినట్లు తెల్పుచూ అట్టి విద్యార్థుల సంఖ్య 369 వరకు చేరిందని వివరణ ఇచ్చారు.

మరల మాట్లాడుతూ, తమ నివేదికల ప్రకారం 67% విద్యార్థులు బ్యాచ్‌లర్స్ డిగ్రికి చెందినవారని, 19% విద్యార్థులు మాస్టర్ డిగ్రికి చెందిన వారని, 10% విద్యార్థులు రాష్ట్రాల పరీక్షల బోర్డుకు చెందినవారని, 2.4 % పి.ఎచ్‌డి విద్యార్థులని, 1.1 % విద్యార్థులు వివిధ డిప్లమాలకు చెందినవారిని పేర్కొన్నారు.

పేర్కొనబడిన 369 మంది విద్యార్థులు ఈ క్రింది కోర్సులలో విద్యను అభ్యసిస్తున్నారు.

37% విద్యార్థులు ఇంజనీరింగ్, 18 % విద్యార్థులు ఇన్‌ఫర్మేషన్, 17% విద్యార్థులు ఎకానమిక్ సైన్స్, 9% విద్యార్థులు నేచురల్ సైన్స్, 7% విద్యార్థులు హుమన్/ కల్చర్ సైన్స్, 5% విద్యార్థులు మెడిసిన్, 5% విద్యార్థులు న్యాయశాస్త్రమును, 2% విద్యార్థులు లెక్చర్‌షిప్‌ను అభ్యసిస్తున్నారు.

అహ్మదియ్య ముస్లిం స్టూడెంట్ అసోసియేషన్ జర్మనీలోని ఉన్నటు వంటి వివిధ కోర్సులకు చెందిన 26 విశ్వవిద్యాలయాలతో సంప్రదింపులు కొనసాగిస్తూ, ఆయా విశ్వవిద్యాలయాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహింపజేయుటకు ప్రయత్నాలు చేస్తుంది. ఈ క్రమములోనే 12 విశ్వవిద్యాలయాలలో సామూహిక నమాజ్ సల్పుటకు ఏర్పట్లు చేయడమే గాకుండా మరో మూడు విశ్వవిద్యాలయాలలో జుమా నమాజ్ కొరకు కూడ ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఆయా విశ్వవిద్యాలయాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు అహ్మదియ్య విద్యార్థుల ద్వారా వివిధ అంశాలపై సమావేశాలను కూడ ఏర్పాటు చేయడం జరిగింది.

ఇప్పటి వరకు హంబర్గ్, మార్‌బర్గ్, ఫ్రాంక్ ఫోర్ట్‌కు చెందిన విశ్వవిద్యాలయాలలో మూడు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. హైడెల్ బెర్గ్ మరియు హంబర్గ్ విశ్వవిద్యాలయాలలో మరో రెండు కార్యక్రమాలను రాబోవు నెలలో నిర్వహించబడును.

కార్యక్రమములో భాగంగా ఇద్దరు విద్యార్థులు వారి వారి పరిశోధన పత్రాలను చదివి వినిపించారు.

ముందుగా వైద్య విద్యార్థి అయినటు వంటి గౌ॥ నాదిర్ అహ్మద్ సింధూ గారు గుండే జబ్బులపై తమ పరిశోధన పత్రాలను వినిపించారు.

ఆ తరువాత వారు తాను గుండె జబ్బులకు చెందిన విభాగంలో పరిశోధన చేసినట్లు తెల్పినారు.

మరల వారు గుండె జబ్బులను గూర్చి వివరిస్తూ "రెండు ప్రొటీన్స్‌లు సాధారణముగా గుండె జబ్బుల ప్రారంభవంలో కీలక పాత్రను పోషిస్తాయని, ఆ ప్రొటీన్స్‌ల పేర్లు ఒకటి ఎం.ఐ.ఎఫ్ కాగా మరొకటి ఎస్.డి. ఎఫ్–1టీటా అని " తెలుపడం జరిగింది.

ఈ రెండు ప్రొటీన్స్‌లు వివిధ రక్త నాళాలలోని ఇంటరాక్సన్‌ను మోడులేట్ చేస్తాయి. రక్తంలో ఎర్ర రక్త కణాలు ఉంటాయి. అవి శరీరానికి ఆక్సీజన్‌ను అందిస్తాయి. ఒకవేళ వాటిలో తగ్గుదల చోటు చేసుకున్నచో నిమోనియాకు గురి అవుతుంటారు. పరిమాణ దృష్ట్యా ఎర్ర రక్త కణాల కన్న చిన్న పరిమాణంలో ప్లేట్‌లెట్స్ రక్తంలో ఉంటాయి. ఇవి రక్తాన్ని గడ్డ కట్టించుటకు తోడ్పడుతాయి. ఎప్పుడైన గాయమైనచో ఈ ప్లేట్‌లేట్స్ రక్తాని చిక్కగా చేసి, గడ్డ కట్టునట్లు చేస్తాయి. ఫలితముగా రక్తం కారిపోకుండా ఉంటుంది. ఇవియే గాకుండా మోనోసిటీస్ అనే కణాలు కూడ ఉంటాయి. ఒకవేళ శరీరంలో బ్యాక్టిరియా చేరుకున్నచో ఏదేని నాళము చెడిపోయినచో ఇవి తమ పనిని ప్రారంభిస్తాయి. అలా బ్యాక్టిరియాను అంత మొందించి రక్తాన్ని శుద్ధి చేస్తుంటాయి. ఈ నాళాలన్నింటిలోని ఇంటరెక్సన్‌ను పటిష్ట పర్చుటకు అనేక ప్రొటీన్స్ ఉంటాయి. వాటిలోనే ఈ ఎం.ఐ.ఎఫ్ మరియు ఎస్.డి.ఎఫ్‌లు కూడ ఉంటాయి.

పాశ్చాత్య దేశాలలో ఎక్కువ శాతం మరణాలు గుండెజబ్బులతోనే సంభవిస్తుంటాయి. వారి శరీరంలోని రక్త నాళాలలో అనగా దమనులలో క్రొవ్వు పేరుకొని పోతుంది. ఫలితముగా అవి పాడైపోతుంటాయి. అలా నెమ్మది నెమ్మదిగా రక్త ప్రసరణ ఆగిపోతుంది. ఒకవేళ అవి గుండెకు చెందిన నాళాలు అయినచో గుండె పోటు వస్తుంది. ఒకవేళ మెదడుకు చెందిన నాళాలు అయినచో పక్షవాతం వస్తుంది. కావున వాటిని గూర్చి ఒక క్రమ పద్ధతిలో తెలుసుకుందాము. ఒకవేళ ఏదేని రక్త నాళపు అంచు రంధ్రము పడినచో అక్కడ ప్లెట్ లెట్స్ ప్రోగు అవుతాయి. రక్త నాళాలు అనేక కారణాల వలన పాడైపోతుంటాయి. వాటిలో ఒక కారణం క్రొవ్వు పెరిపోవడం. ఇది రక్తంలో చెక్కర శాతం ఎక్కువగా ఉండడం వలన మరియు సిగరేట్ త్రాగడం వలన పెరిగిపోతుంది. (తరువాత సంచికలో)

### ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్ధేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** **Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz